# రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యం

**- చంద్రబాబు కర్ణాటక మేనిఫెస్టోను కాపీ కొట్టాడు : మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, జూన్ 2, ప్రభాతవార్త**

రానున్న 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని స్థానాల్లో వైసిపి పార్టీ విజయఢంక మోగించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కావడం తథ్యమని మంత్రి గుమ్మనూరు జయరాం జోస్యం చెప్పారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మంత్రి జయరాం మాట్లాడుతూ ఈ నెల 1న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పత్తికొండలో జరిగిన వైఎస్సార్ రైతుభరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జిల్లా రైతాంగానికి మరియు అధికారులకు, వైకాపా కుటుంబ సభ్యులకు ప్రతిఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల సుపరిపాలనలో రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి రాష్ట్ర ప్రజల మదిలో సిఎం జగన్ చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయానికి సిఎం జగన్ పెద్దపీఠ వేశారన్నారు. అలాగే అక్కచెల్లెమ్మలు, రైతులు, విద్యార్థులు జగనన్న పాలనలో ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. అయితే తెదేపా అధినేత చంద్రబాబుకు ఊసరవెల్లికి తేడా లేదన్నారు. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు కర్ణాటక మేనిఫెస్టోను కాపీ కొట్టారన్నారు. అలాగే జగన్ పథకాలను కాపీ కొట్టిన చంద్రబాబు ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు 600 హామీలు ఇచ్చి ఒక్కటైనా నెరవేర్చారా..అని ప్రశ్నించారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న అక్కచెల్లెమ్మలు చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. రానున్న 2024ఎన్నికల్లో కూడా రాష్ట్ర ప్రజలు చంద్రబాబుకు తగిన బుద్ది చెప్పడానికి సిద్ధమయ్యారని మంత్రి పేర్కొన్నారు.

## "జగనన్నకు చెబుదాం" లో నాణ్యత ఉండాలి

: రీఓపెన్ అర్జీలను ప్రత్యేకంగా పరిష్కరించాలి
: అర్జీలలో సంతృప్తి కేసుల శాతం పెరగాలి
: సచివాలయంలో ప్రతి రోజు స్పందన నిర్వహిస్తున్నారో లేదో మానిటర్ చేయాలి
: కర్నూలు జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న

2లో



**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :**

జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం నాణ్యతగా ఉండాలని, స్పందనలో వచ్చిన అర్జీలలో సంతృప్తి కేసుల శాతం పెరగాలని కర్నూలు జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జగనన్నకు చెబుదాం అంశం పై జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తో కలిసి జిల్లా అధికారులతో స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ సెక్రెటరీ పి.ఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు చేస్తోందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించి మే 9 నుండి ఇప్పటి వరకు 2099 గ్రీవెన్స్ రిజిస్టర్ కాగా ఇందులో ఇప్పటి వరకు 1161 అర్జీలు పరిష్కారం అయ్యాయన్నారు. ఇందులో 86 కేసులు రీ ఓపెన్ కాగా, పంచాయతీ రాజ్, సర్వే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్, హౌసింగ్, ఆర్ అండ్ బి, జిఎస్డబ్ల్యుఎస్ శాఖలలో రీ ఓపెన్ ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ శాఖలకు సంబంధించి రీఓపెన్ అయిన కేసులకు ఏ విధంగా ఎండార్స్మెంట్లు ఇస్తున్నారని పరిశీలించారు. పరిశీలించిన అనంతరం ఏ అధికారి లాగిన్ లో

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..!

**- జిల్లాలో 153 రైతు గ్రూపులకు రూ.5.43 కోట్ల సబ్సిడితో ట్రాక్టర్లు, యంత్రాలు పంపిణి**

**రైతుల పెట్టుబడిని తగ్గించి అధిక దిగుబడిని సాధించేందుకు ప్రభుత్వం వైయస్ఆర్ యంత్రసేవా పథకంకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నదాతలను ఆదుకునేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో లైవ్ ద్వారా గుంటూరు జిల్లాలోని సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ యంత్ర సేవా పథకం మెగా మేళా-2లో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రస్థాయిలో రైతులక ట్రాక్టర్లు పంపిణి చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.**





**నంద్యాల, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:**

లైవ్ ద్వారా కలెక్టరుతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్ బాష జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ వంగాల భరత్‌కుమార్‌రెడ్డి మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, జేసి టి నిశాంతిలు వీక్షించారు. ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 153 గ్రూపులకు 114 ట్రాక్టర్లు, నాలుగు వరికోత యంత్రాలు పంపిణి చేశామన్నారు. ఒక్కొక్క ట్రాక్టరు ధర రూ.15 లక్షలు కాగ, ఇందులో 50 శాతం బ్యాంకు రుణం, 40 శాతం సబ్సిడి పోగ కేవలం 10 శాతం మాత్రమే రైతు గ్రూప్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 36 గ్రూపులకు రూ.151.74 లక్షలు, బనగానపల్లెలో 39 గ్రూపులకు రూ.132 లక్షలు, డోన్‌లో 20 గ్రూపులకు రూ.515.41 లక్షలు, నందికోట్కూరులో 25 గ్రూపులకు రూ.748.18 లక్షలు, నంద్యాలలో 12 గ్రూపులకు రూ.473.33 లక్షలు, పాణ్యం 9 గ్రూపులకు రూ.388.62 లక్షలు, శ్రీశైలంలో 12 గ్రూపులకు రూ.492.79 లక్షలు సబ్సిడి మొత్తాన్ని జమచేయడం జరిగిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణి చేయడంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడి, పంట భీమా, ఈక్రాఫ్ బుకింగ్ తదితర అంశాలపై రైతులకు అవగాహనక కల్పిస్తున్నామన్నారు. రైతులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విత్తు నుంచి పంట కోత వరకు రైతులకు అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు, జిల్లా ఉద్యానశాఖాధికారి నాగరాజు, పట్టుపరిశ్రమ అధికారి పరమేశ్వరీ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కౌతాళం జగద్గురు ఖాదర్‌లింగస్వామి ఉరుసు ఉత్సవాలు

- ప్రత్యేక ఫాతేహా నిర్వహించి పెద్ద సంఖ్యలో మొక్కులు తీర్చుకున్న భక్తులు
- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి
- మొక్కులు చెల్లించుకున్న టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి, ఆయా పార్టీల నాయకులు

**కౌతాళం, జూన్02, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన కౌతాళంలోని జగద్గురు ఖాదర్‌లింగస్వామి ఉరుసు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దర్గా పీఠాధిపతి సయ్యద జైనుల్లా విదిన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని చెప్పెపరు. భక్తులకు తాగునీరు, భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ నరేంద్రకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



కౌతాళంలోని ఖాదర్‌లింగస్వామి వారిని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక ఫాతేహా నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

**- స్వామివారిని దర్శించుకున్న టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి**





టీడీపీ ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేష్‌నాయుడు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కమ్మతోట రామకృష్ణ, కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర తదితరులు పాల్గొని తాత యొక్క ఆశీర్వాదాలు తీసుకున్ననరు. దర్గా పీఠాధిపతిని బీజేపీ రామకృష్ణ సన్మానించారు. అలాగే మాజీ కమిటీ యాడ్ చైర్మన్ దేవిశెట్టి, పారిశ్రామికవేత్త శ్రీకాంత్‌రెడ్డి, టీడీపీ నాయకులు సతీష్‌నాయుడు, సురేష్‌నాయుడు, రైతుసంఘం నాయకులు వెంకటపతిరాజు, అడివప్పగౌడ్, మండల వైసీపీ నాయకులు దేశయ్ ప్రహ్లాద ఆచారి, మండల కన్వీనర్ దాట్ల కృష్ణంరాజు, మండల ఎంపీపీ అమరేష , వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, చౌదరి బసవరాజ్‌స్వామి, ఉప సర్పంచ్ చక్ర తిక్కయ్య, హైస్కూల్ చైర్మన్ వడ్డే రామన్న, సర్పంచ్ పాల్‌దినకర్, సమ్మద్ కుంటనహాల్ సర్పంచ్ శివరామ్, నారాయణ, హాల్వి చెన్నప్ప, హాల్వి సిద్ధన్నగౌడ, చూడి రమేష , ఉప్పరహాల్ కిష్టప్ప, చిరుతపల్లి నరసింహులు, కురువ సంఘం నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు కల్పించండి





**కర్నూలు న్యూ సిటీ, జూన్ 2, ప్రభాతవార్తః**

కర్నూలు నగరంలోని 46వ వార్డు పరిధిలోని బాబు జగ్జీవన్‌రామ్, నరసింహారెడ్డి నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కర్నూలు ఇంచార్జ్ టీజి భరత్ వార్డు పర్యటన చేపట్టి ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ప్రజలు సమస్యలను టీజి భరత్ ముందు మొరపెట్టుకున్నారు. రోడ్లు, డ్రైనేజిలు లేవని కనీసం మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని ఇబ్బందులు పడుతున్నా తమను ఏవరు పట్టించుకోవడం లేదని టీజి భరత్‌తో మొరపెట్టుకున్నారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ కర్నూలులో అమీర్, హైదర్‌ఖాన్ నగర్‌లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బాబు జగ్జీవన్‌రావ్ నగర్‌లోకూడ ఇలాంటి పరిస్థితి నెలకొందన్నారు. ఈప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని వచ్చేఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపిస్తే అప్పుడు వార్డు సమస్యలన్ని పరిష్కరిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఒక్క అవకాశం ఇచ్చిన తన పరిపాలన చూడాలని భరత్ మహిళలను కోరారు. సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతగా తీసుకుంటానని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో వార్డు ఇంచార్జీ సంజీవలక్ష్మీ, టిడిపి నేతలు గున్నా మార్కు, డిష్ బాషా, రాజ్‌కుమార్, నరసింహా, గణేష్, జూటూరు రవి, శ్రీదర్ వినోద్‌చౌదరి రంజీత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కేసులో పట్టుబడిన వాహనాలు వేలం

**నంద్యాల క్రైం, జూన్ 2, ప్రభాతవార్తః**



నంద్యాల, ఆళ్లగడ్డ, డోన్ ఆత్మకూరు పోలీస్ సబ్‌డివిజన్‌పరిధిలో మద్యం కేసుల్లో పట్టుబడిన 86 వాహనాలను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అదేశాల మేరకు జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు పర్యవేక్షణలో శుక్రవారం వేలం పాటలు నిర్వహించారు. నంద్యాల సబ్ డివిజన్ పరిధిలో 9 బైకులు, 5 ఆటోలు, ఒక కారు, ఆళ్లగడ్డ సబ్ డివిజన్‌లో నేడు 2 బైకులు, ఆటో, డోన్ సబ్‌డివిజన్‌లో నేడు 8 బైకులు, ఆటోలు 3, కార్లు 2 వేలం వేయనున్నారు. ఆత్మకూరు సబ్ డివిజన్‌పరిధిలో నేడు 52 బైకులు, రెండు ఆటోలు, ఒక కారు వేలం వేయనున్నారు. శ్రీశైలం, నందికొట్కూరు, బ్రహ్మాణకోట్కూరులో వేలం వేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. వేలంలో పాల్గొనువారు మొదటగా డిపాజిటు కట్టి వేలం పాటలో పాల్గొని వాహనాలు దక్కించుకోవచ్చున్నారు. గమనిక: వేలం పాట డబ్బులతో పాటు జిఎస్టీ కూడ కట్టాల్సి ఉందని ఎస్పీ తెలిపారు.

# బనగానపల్లె తెదేపాలో పొగ పెడుతున్న.. పోతిరెడ్డి..!





- మాజీ ఎమ్మెల్యే బీసీకి కొరకరాని కొయ్యగా మారుతున్న వైనం
- మందీ మార్బలంతో యువనేత లోకేష్‌ను కలిసిన పోతిరెడ్డి
- బనగానపల్లె అసంతృప్తి నేతలకు నాయకత్వం వహిస్తానంటూ పరోక్ష హెచ్చరికలు
- నియోజకవర్గంలో అసంతృప్తి నేతలు చాలనే వున్నారంటూ ప్రచారం
- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీసీకి అసంతృప్తి సెగలు

**బీసీ ఎమ్మెల్యేగా వున్న సమయంలో కొలిమిగుండ్ల మండలంలోనే గాక, నియోజకవర్గంలో అంతా తానై పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి వ్యవహరించారు. అయితే బీసీ 2019ఎన్నికల్లో ఓటమి తరువాత పోతిరెడ్డి కొద్ది కాలం కనిపించకుండా పోయారు. ఈ నేపథ్యంలో తెరవెనుక ఎం జరిగిందో కానీ ఇటీవల తాను వున్నానంటూ పోతిరెడ్డి తెరపైకి రావడం, బీసీ దూరంగా పెట్టడం వీరి మధ్య మరింత దూరాన్ని పెంచింది. ఇటీవల పోతిరెడ్డి బహిరంగంగానే బీసీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా బీసీ మౌనం వహించడంతో టిడిపి క్యాడర్ అయోమయానికి గురవుతోంది. ముఖ్యంగా బనగానపల్లె నియోజకవర్గంలో గెలుపు ఓటములకు కీలకమైన కొలిమిగుండ్ల మండలంలో పార్టీ కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కొలిమిగుండ్ల మండలంలో పోతిరెడ్డి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ తెదేపా నాయకులు, కార్యకర్తలను పిలుస్తుండటం, వెళితే బీసీ ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని కొంతమంది నాయకులు మధనపడుతున్నారు. కరవమంటే కప్ప కి కోపం విడవమంటే పాముకి కోపం అన్నచందంగా మారింది తెదేపా కార్యకర్తల పరిస్థితి.**

*కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :*

బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి ఈపేరు వినగానే ఇటీవలి కాలంలో ఉమ్మడి కర్నూల్ జిల్లాలో తెదేపాకు బలమైన నాయకుడుగా రాజకీయ వర్గాల్లో అందరి భావన. తెదేపా అధిష్టానం వద్ద కుడా ఆర్థికంగా బలమైన నాయకుడిగా బీసీ జనార్ధనరెడ్డికి మంచి గుర్తింపు వుంది. ఎంతగా అంటే అదే ఉమ్మడి కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీలో ఏంతో సీనియర్లుగా, అతి పెద్ద నాయకులు వున్న వారు సైతం అసూయ పడే విధంగా బీసీ.జనార్ధనరెడ్డి అధిష్టానం వద్ద గుర్తింపు సంపాదించారు. ఇప్పటికే పార్టీకి ఆర్థికంగా అనేక రకాలుగా చాలా సార్లు బీసీ సహకారం అందించారన్న టాక్ కూడా పార్టీ వర్గాల్లో వుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ తన బనగానపల్లె టికెట్‌తో పాటు, జిల్లాలో మరో రెండు మూడు నియోజకవర్గాల్లో తనకు నచ్చిన వారికి టికెట్ ఇప్పించుకోగలరన్న బలమైన నేతగా బీసీ ఎదిగారు. ఇటీవల సీనియర్ తెదేపా నేత, మాజీ మంత్రి ఫరూక్ ఓ సందర్భంలో మాట్లాడుతూ గతంలో కాటసాని కుటుంబంపై బనగానపల్లెలో పోటీ చేయడానికి నాయకులను ఎతుక్కునే పరిస్థితి వుండేదని, కాటసాని కుటుంబంపై పోటీ అంటే ఎవ్వరూ ముందుకు వచ్చేవారు కాదని, ప్రస్తుతం బీసీ జనార్ధన రెడ్డి లాంటి బలమైన నేత టిడిపి దొరికారు అంటూ వ్యాఖ్యానించారు. పార్టీలో ఇంతటి పట్టు సాధించిన మాజీ ఎమ్మెల్యే బీసీకి ప్రస్తుతం నియోజకవర్గం లో సొంత పార్టీలో అసమ్మతి పోరు అధికమవుతోంది. మరీ ముఖ్యంగా బీసీ సమీప బంధువు, వరుసకు బావమరిది అయిన టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి పార్టీలో పొగ పెడుతుండడం గమనార్హం. బీసీ ఎమ్మెల్యే గా వున్న సమయంలో కొలిమిగుండ్ల మండలంలోనే గాక, నియోజకవర్గంలో అంతా తానై పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి వ్యవహరించారు. అయితే బీసీ 2019ఎన్నికల్లో ఓటమి

• వివరాలు 2లో

## విద్యుత్ ఘాతంతో పశువులు మృత్యువాత..!

**- కింద పడిన విద్యుత్ తీగలు తాకి 3 ఆవులు, 4 గేదేలు మృతి..**





**కడదొడ్డి(కోసిగి), జూన్ 2, ప్రభాతవార్త**

రోజు మాదిరిగానే మేత మేయడానికి వెల్లిన పశువుల మంద విద్యుత్ తీగలు తాకి మృత్యువాత పడిన సంఘటన కోసిగి మండలంలోని కడదొడ్డి గ్రామ పొలాల్లో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది.. గురువారం రాత్రి వీచిన ఈదుర గాలులలకు భీకర మెరుపులకు పొలాల్లో ఉండే విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయి..స్థంబాలు నేలకొరగడంతో వాటికుండే విద్యుత్ తీగలు నేలపై పడ్డాయి.. నేలపై పడిన తీగలలో విద్యుత్ సరఫరా ఉంది.. అయితే శుక్రవారం ఉదయం పశువులు మేత మేయడానికి కడదొడ్డి పొలాల్లోకి వెళ్లాయి.. మేతకు వెళ్తున్న పశువులకు కింద పడిన విద్యుత్ తీగ కాలికి తగిలింది.. దీంతో విద్యుత్ ప్రవహించి పశువులు ఒకటి వెంబడి ఒకటి విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడ్డాయి.. కడదొడ్డి గ్రామానికి చెందిన బొంపల్లి ఉసేని అనే రైతుకు చెందిన రెండు ఆవులు, రెండు గేదేలు, అదే గ్రామానికి చెందిన బొంపల్లి తిక్కయ్యకు చెందిన మరో ఆవు, అలాగే నరసయ్య అనే రైతుకు సంబందించిన రెండు గేదెలు మృత్యువాత పడ్డాయి.. విషయం తెలుసుకున్న రైతులు సమాచారం విద్యుత్ అధికారులకు తెలియజేయడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేసారు.. దీంతో ప్రజల ప్రాణాపాయం తప్పింది..కాగా తమకు తీరని నష్టం వాటిల్లిందని ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేసి ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు..

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా

**- మంత్రి గుమ్మనూరు జయరాం**



**ఆలూరు, జూన్ 2, ప్రభాతవార్త :**

దేవాలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో తుగ్గలి మండలంలోని నూనసరాళ్ల గ్రామంలో ఈ నెల 8,9,10తేదీల్లో జరిగే సోమ లింగేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మంత్రి జయరాంను ఆహ్వానిం చారు. మంత్రి జయరాం విగ్రహ ప్రతిష్టాపన కోసం రూ.10వేలను ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందచేశారు. నూనసరాళ్ల గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు త్వరగా పూర్తిచేయాలి

**నంద్యాల విద్య, జూన్ 2, ప్రభాతవార్తః**

కలెక్టరు, మరియు డిస్ట్రిక్ మేజిస్ట్రేట్ నంద్యాల వారి అదేశాల మేరకు నేడు మన బడి నాడు నేడుకు సంబంధించి (ఫేస్-2) శ్రీశైలం, ఆత్మకూరు, కొత్తపల్లె, పాములపాడు, వెలుగోడు, జూపాడు బంగ్లా, పగిడ్యాల, మిడుతూరు, నందికోట్కూరు మండలాల ప్రధానోపాధ్యాయులతో ఉదయం ఆత్మకూర నందు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని డిఇఓ తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం నంద్యాల, ఆళ్లగడ్డ, చాగలమర్రి, శిరివెళ్ల, రుద్రవరం, పాణ్యం, ఉయ్యలవాడ, సంజామల, గోస్పాడు, మహానంది, బండి ఆత్మకూరు, గడివేముల మండలాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నందాలలోసమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో ఫేస్-2లో పాఠశాలలకు సంబంధించి నాడు నేడు పనులు, జూన్ 10వ తేది లోపల మైనర్ వర్క్సులకు సంబంధించిన పనులు అన్ని పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులకు సంబంధిత పాఠశాలల యందు అందుబాటులో ఉండాలని సూచించారు. జగనన్న విద్యాకానుకకు సంబంధించిన విషయాలపై తగిన సూచనలు ఇచ్చారు.

# బనగానపల్లె తెదేపాలో పొగ పెడుతున్న.. పోతిరెడ్డి..!

(మొదటి పేజీ తరువాయి ) :
తరువాత పోతిరెడ్డి కొద్ది కాలం కనిపించకుండా పోయారు. ఈ నేపథ్యంలో తెరవెనుక ఎం జరిగిందో కానీ ఇటీవల తాను వున్నానంటూ పోతిరెడ్డి తెరపైకి రావడం, బీసీ దూరంగా పెట్టడం వీరి మధ్య మరింత దూరాన్ని పెంచింది. ఇటీవల పోతిరెడ్డి బహిరంగంగానే బీసీపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నా బీసీ మౌనం వహించడంతో టిడిపి క్యాడర్ అయోమయానికి గురవుతోంది. ముఖ్యంగా బనగానపల్లె నియోజకవర్గంలో గెలుపు ఓటములకు కీలకమైన కొలిమిగుండ్ల మండలంలో పార్టీ కార్యకర్తల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కొలిమిగుండ్ల మండలంలో పోతిరెడ్డి ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ తెదేపా నాయకులు, కార్యకర్తలను పిలుస్తుండటం, వెళితే బీసీ ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని కొంతమంది నాయకులు మధనపడుతున్నారు. కరవమంటే కప్ప కి కోపం విడవమంటే పాముకి కోపం అన్నచందంగా మారింది తెదేపా కార్యకర్తల పరిస్థితి. ఒకే పార్టీలో వున్న పోతిరెడ్డి వైపు నడవాలో, బీసీ వైపు నడవాలో అర్థంకాక నలిగి పోతున్నామని పలువురు టిడిపి కార్యకర్తలు వాపోతున్నారు. తాజాగా శుక్రవారం పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి సుమారు 30వాహనాల్లో కడప జిల్లాలోని లోకేష్ యువగళం పాదయాత్రకు వెళ్లి కలవడం బనగానపల్లె తెదేపాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ సమయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ పార్టీలో అందరినీ కలుపుకొని పోవడంతేదని లోకేష్కు పిర్యాదు చేసినట్లు పెర్కొంటున్నారు. కాగా తనతో పాటు నియోజకవర్గంలో 10మందికి పైగా సీనియర్ నాయకులు అసంతృప్తితో వున్నారని పోతిరెడ్డి పెర్కొంటున్నారు. అవసరమైతే అసంతృప్తి నేతలకు నాయకత్వం వహించడానికి కూడా సిద్దమని పోతిరెడ్డి పెర్కొంటుండడం పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అందరినీ కలుపుకొని చంద్రబాబు వద్ద పంచాయతీ పెడతామంటూ పోతిరెడ్డి పెర్కొంటుండడం, బీసీ మాత్రం మౌనం వీడకపోవడం పార్టీ కార్యకర్తల్లో తీవ్ర అందోళన కలిగిస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రత్యర్థులు వెయ్యి ఏనుగుల బలంతో దూసుకవస్తుంటే బీసీ కి మాత్రం సొంత పార్టీలో అసంతృప్తి నేతల ఆగడాలు అధికమయ్యాయి. ఇవి ఇలాగే కొనసాగితే ఎన్నికల్లో బీసీ జనార్ధనరెడ్డికి తీవ్ర నష్టం తప్పదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కొలిమిగుండ్లతో పాటు, సంజామల, అవుకు, బనగానల్లె మండలాల్లో సైతం కొంత మంది నాయకులు అసంతృప్తితో వున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది.
బనగానపల్లె మండలంలో యువగళం పాద యాత్రలో పొల్గనని పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తన బల నిరూపణకు కడప జిల్లాలో జరుగుతున్న యువగళంకు వెళ్లడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారి ంది. దీంతో టిడిపిలో పొగ పెడుతున్న పోతిరెడ్డిపై బీసీ చర్యలకు ఉపక్రమిస్తాడా లేక రాజీ పడతారా అన్న చర్చ బనగానపల్లె రాజకీయాల్లో జోరుగా సాగుతోంది.

## "జగనన్నకు చెబుదాం" లో నాణ్యత ఉండాలి

(మొదటి పేజీ తరువాయి ) :
రీ ఓపెన్ అయితే అదే అధికారి ఎండార్స్మెంట్లు అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నాణ్యతతో కూడిన ఎండార్స్మెంట్లు అప్లోడ్ చేయాలని అన్నారు, వచ్చిన అర్జీలలో సంతృప్తి కేసుల శాతం పెరిగేలా చూసుకోవాలని సూచించారు. సచివాలయం పరిధిలో ఉన్న సిబ్బంది ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు స్పందన నిర్వహిస్తున్నారో లేదో అని పర్యవేక్షణ చేయాలని జిల్లా పరిషత్ సిఈఓ ని ఆదేశించారు.. సిబ్బంది బయోమెట్రిక్ వేస్తున్నారా లేదా అని కూడా పర్యవేక్షణ చేయాలన్నారు. అంతకుముందు కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం కి సంబంధించి వచ్చిన కేసులలో ఇంకా చూడనివి ఉండకుండా అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. అదే విధంగా అర్జీలు రీ ఓపెన్ ఎందుకు అవుతున్నాయి అనే అంశం మీద ఫోకస్ పెట్టామన్నారు.. ఎండార్స్మెంట్లు సక్రమంగా ఇవ్వక పోవడం కూడా రీ ఓపెన్ కావడానికి కారణం అని అధికారులు ఏ విధంగా ఎండార్స్మెంట్ ఇస్తున్నారనే అంశాన్ని ప్రతి సోమవారం స్పందన పూర్తి అవ్వగానే మధ్యాహ్నం మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిశీలిస్తున్నామని కలెక్టర్ వివరించారు. నాణ్యతతో కూడిన ఎండార్స్మెంట్లు ఇచ్చేలా అధికారులకు సూచనలు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర గ్రామ దేవతకు విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్02, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం శ్రీశైల క్షేత్ర గ్రామ దేవత అయిన శ్రీ అంకాళమ్మ వారికి శుక్రవారంనాడు ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మ వారికి దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) ఈ విశేష పూజ జరిపించబడింది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మ వారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారిని చివరలో కుడివైపు ఉత్తరముఖంగా ఉంది. చతుర్భుజాలు కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన ఢమురుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట ముకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గందోదకం, పుష్పోదకం, విశేషఅబిషేకం అర్చనను నిర్వహించబడ్డాయి.

## తలారి చిన్న బాలన్న మృతి

**బనగానపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పండ్లాపురం గ్రామ రెవెన్యూ సహాయకులు తలారి చిన్న బాలన్న శుక్రవారం మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే రెవెన్యూ సిబ్బ ంది మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం రెవెన్యూ ఆర్.ఐ.రాఘవేంద్రరావు, ఏఎస్ఓ వెంకట్రామిరెడ్డి, వి.ఆర్.ఓ. సంఘం అధ్యక్షులు ఎస్.సురేంద్రనాథ్రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం దహన సంస్కారాలకు రూ.25 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓ.లు నాగేశ్వరరావు, గోపాల్, ప్రసాద్, వంశీ, మహానంది, వెంకటరామయ్య, అమ్రేష్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయండి

జూపాడు బంగ్లా, జూన్ 2, ప్రభాతవార్త: ఒడల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో గత మూడు వారాల క్రితం కె.సి.కెనాల్ పొలాలకు వెళ్ళే కాలువ బ్రిడ్జి కట్టడానికి గుంతలు తీశారని కాని ఇంత వరకు పనులు పూర్తి కాలేదని దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నాలుగవ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. కాలువ దాటాలంటే మహిళలు భయపడుతున్నారని, అంతే కాక గ్రామంలోకి వెళ్ళే త్రాగునీరు పైపు కూడా ఆగుంతలో ఉండడం నీరు కలుషితమవుతున్నాయని వారు ఆంధోళన వ్యక్తం చేశారు. దీనిపై తక్షణమే సంభందిత అధికారులు తగు చర్యలు తీసుకొని వేగవంతంగా పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరారు.

## వాలెంటీర్ల సేవలు అమోఘం



**బనగానపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళడంలో వాలెంటీర్ల సేవలు అమోఘమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి అన్నారు. శుక్రవారం బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామ సచివాలయంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి సేవా మిత్రా పురస్కారానికి ఎంపికైన వాలెంటీర్లను దుశ్శాలువతో కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన పథకాలను ఇంటింటికి వెళ్ళి వాలెంటీర్లు భాద్యతాయుతంగా సక్రమంగా నెరవేరుస్తున్నారని వారి కృషికి గుర్తింపుగా అవార్డులని, ఇంకా మెరుగైన సేవలు అందించి వజ్ర, రత్న అవార్డులు మన వాలెంటీర్లు తీసుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనువాసులు, సర్పంచ్ కోనేటి సుమలత, వైస్ సర్పంచ్ శివకృష్ణ, వైకాపా నాయకులు ఎం.పి,.టి.సి. వెంకటేశ్వర్లు యాదవ్, జాను, సచివాలయ కన్వీనర్లు, వడ్డె వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'యువగళం పాదయాత్రకు తరలిన పోతిరెడ్డి'

**కొలిమిగుండ్ల, జూన్ 2, ప్రభాతవార్త :** బనగానపల్లె టిడిపిలో అసంతృప్తి నేతగా మారిన టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి కడప జిల్లాలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాద యాత్రకు శుక్రవారం తరలివెళ్లారు. కొలిమిగుండ్ల, అవుకు మండలాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి సుమారు 30 వాహనాల్లో లోకేష్ పాదయాత్ర వద్దకు చేరుకొని ఆయనను కలుసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి నియోజకవర్గంలో అందరినీ కలుపుకొని వెళ్లడం లేదని, అన్యాయంగా పార్టీ కార్యరకమాలకు తనను దూరం పెట్టాడని విమర్శించారు. నియోజకవర్గంలోని టిడిపి నేతల్లో నెలకొన్న అసంతృప్తిని నారా లోకేష్కు, చంద్రబాబు దృష్టికి కూడా తీసుకవెళతామని అన్నారు.



## శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు పనివేళల్లో మార్పులు చేయాలి

**నంద్యాల టెక్కె, జూన్ 02, ప్రభాతవార్త:** నంద్యాల పురపాలికలో పనిచేస్తున్న శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలకు పనివేళల్లో మార్పులు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పురపాలక కమిషనరు రవిచంద్రారెడ్డికి సీపీఐ నాయకులు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫకృద్దీన్, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్లు మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న గర్భిణీలు, చిన్నపిల్లల తల్లులను ఉదయం 5.30గంటలకే విధుల్లోకి రావాలని ఆదేశాలు ఇవ్వడం సరియైందికాదన్నారు. అలాగే శానిటేషన్, ఎన్విరాన్మెంట్ సెక్రటరీలపై అధికారులు వేధింపులు ఆపాలని కోరారు. వీరికి ఉదయం 5గంటల నుండి సాయంత్రం 7గంటల వరకు సుమారు 12గంటల పాటు పని చేయిస్తున్నారని అన్నారు. సచివాలయ కార్యదర్శులు మాదిరిగానే వీరికి సమయం కేటాయించినప్పటికి వీరితో టెక్నికల్ వర్క్ కాకుండా మేస్త్రీ పనులు చేయిస్తూ వీరి ఆత్మగౌరవాన్ని శానిటరీ ఇన్స్పెక్టర్లు, కమీషనర్లు అగౌరవపరుస్తున్నారని అన్నారు. శానిటేషన్, ఎన్విర్మానెంట్ కార్యదర్శుల సమస్యలపై గతంలో ముఖ్యమంత్రికి, మున్సిపల్ శాఖమంత్రికి, సీడీఎంఏ డైరెక్టర్ కోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. పురపాలక కమిషనర్లు వీరిపై ఎలాంటి చర్యలు తీసుకున్నా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఉద్యోగ సంఘాలతో కలిసి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శులు ధనుంజయుడు, నాగరాముడు, నాయకులు భూమని శ్రీనివాసులు, ఎర్రిస్వామి, కలాం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పర్యటన విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు



**పత్తికొండ, జూన్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పత్తికొండ పర్యటనను విజయవంతం చేసిన జిల్లా కలెక్టర్ సృజన, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్, వ్యవసాయ అధికారులు, ఆర్అండ్బి, రెవెన్యూ అధికారులు, డ్వామా అధికారులు, పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా, నియోజకవర్గ ప్రజలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రతిఒక్కరికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఆమె వైకాపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మాట్లాడుతూ రైతుభరోసా 5వ విడత పంపిణీ కార్యక్రమానికి సిఎం జగనన్న పత్తికొండను ఎంచుకోవడం ఈ ప్రాంత ప్రజలు, రైతులకు అదృష్టంగా మారిందన్నారు. రూ.100కోట్లతో పత్తికొండ ప్రాంతంలో అభివృద్ధి పనులకు జగనన్న గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం మనకు పెద్ద వరమని సిఎం జగన్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించండి

**ఆదోని రూరల్, జూన్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని హువ్వనూరు గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని జనసేన మండల నాయకులు ఎం తాహెర్వలి, పులిరాజులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని హువ్వనూరు, సాదాపురం గ్రామాల్లో జనసేన బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హువ్వనూరులో గత కొన్నేళ్ల నుండి తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గోనబావి గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామానికి తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సాయిప్రసాద్రెడ్డికి 2,3సార్లు విన్నవించినా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇటు అధికారులు, అటు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆ గ్రామ ప్రజలందరు సాదాపురం వద్దనున్న పంపుహౌస్ వద్దకెళ్లి ద్విచక్ర వాహనంపై తాగునీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు వెంకటేష్, అయ్యప్ప, గోవిందు, వీరేష్, నరసింహ, వీరాంజి తదితరులున్నారు.

## సిఎం సభ విజయవంతం

– పార్టీ అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం



**దేవనకొండ, జూన్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పత్తికొండలో నిర్వహించిన రైతుభరోసా సభ విజయవంతం పట్ల వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెర్నేకల్ సురేందర్రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు మధుసూదన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అరుణ కుమార్లు మండల ప్రజలు, గ్రామస్తులు, వైసిపి కార్యకర్తలు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం మండలంలోని తెర్నేకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలను దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రవేశపెట్టి ప్రజల మనసులో నిలిచిన వ్యక్తి సిఎం జగన్మోహన్రెడ్డి అని కొనియాడారు. ఓ వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధి చేస్తూ రాష్ట్రాన్ని అన్నివిధాలుగా ముందుకు తీసుకెళ్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రైతులు అభివృద్ధి చెందేందుకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా, రైతు గ్రూపులకు రాయితీతో యంత్ర సేవా పథకంకింద వ్యవసాయ పరికరాలు, ట్రాక్టర్లు అందించడం జరిగిందన్నారు. గ్రామాల్లో రైతుభరోసా కేంద్రాల ద్వారా రాయితీతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచడం హర్షించదగ్గ విషయమన్నారు.
**అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం :** కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో ఉంటూ వైసిపి పార్టీ అవిర్భావం నుండి పార్టీలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ మంచి గుర్తింపు పొందిన తనకు వైసిపి పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నాని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీశైలం నియోజకవర్గ ఇంచార్జ్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి అన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు తాను సిద్దమని తెర్నేకల్ గ్రామ సీనియర్ వైసిపి నాయకుడు మధుసూదన్రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబ, ఎంపిటిసి నామాల శ్రీనివాసులు, ఉప సర్పంచ్ భర్త ఈరన్న, మాజీ ఎంపిటిసిలు చాప వీరన్న, రాఘవేంద్ర, వైసిపి యూత్ నాయకులు రామ్నాయుడు, పులి నరేష్ తదితరులున్నారు.

## హామీలు అడిగితే అరెస్టులా..

**మద్దికెర, జూన్ 2, ప్రభాతవార్త :** నియోజకవర్గం అభివృద్ది చేస్తామని వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చమని పత్తికొండ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ రాజశేఖర్ గత కొన్ని నెలలుగా వైసిపి ప్రభుత్వాన్ని నిలదీయం జరుగుతుందని ఆయనను సిఎం సభకు వెళ్లనివ్వకుండ అరెస్టు చేయడం దారుణమని మండల జనసేన పార్టీ నాయకుడు గద్దల శాంతరాజ్ ధ్వజమెత్తాడు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం వైసిపి ప్రభుత్వం పత్తికొండకు హామీలు ఇచ్చి మరిచిందన్నారు. ఆ విషయాన్ని గుర్తుకు తేవడం తప్ప మద్దికెర గ్రామంలో రోడ్డు దుస్థితిపై అనేకమార్లు జనసేన ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో మద్దికెరలో వైసిపి ప్రభుత్వం ఆద్వర ్యంలో రోడ్లు బాగుపరచడం జరిగిందన్నారు. ఇదే విధానాన్ని మా తాలుక నాయకులు అవలంబిస్తుంటే ఆయనను అరెస్టు చేయడం చాలా దారుణమన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో గ్రామాల్లో కమిటీలు

**ఆస్పరి, జూన్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైలు పత్తికొండ, గార్లపెంట, డి కోటకొండ గ్రామాల్లో మాదిగలను చైతన్యం చేసేందుకే గ్రామ కమిటీలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి మండల కన్వీనర్ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం పై గ్రామాల్లో తిరిగి కమిటీలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్ కోసం పోరాట సమితి ఉద్యమదాత మందాకృష్ణ మాదిగ సాధించిన ఫలితాలు, అలుపెరుగని పోరాటాల గురించి వారికి వివరించామన్నారు. ప్రస్తుతం ఏబిసిడి వర్గీకరణ కోసం రాబోవు కాలంలో ఎంఎస్పి పార్టీని చట్టసభల్లోకి తీసుకురావడానికి మనవంతు భాద్యతగా మనమందరం కలిసి ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పాలక, ప్రతిపక్షాలు ఎస్సి ఏబిసిడి వర్గీకరణ పట్ల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఉద్యమాలపై మందాకృష్ణ మాదిగ తీసుకునే నిర్ణయాలకు మనం సిద్దంగా ఉండాలన్నారు. అనంతరం గ్రామాల్లో ఏకగ్రీవంగా కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కోదండ, రామాంజిని, రాము తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధినేత పవన్పై వేసిన ఫ్లెక్సీలను తొలగించాలి

**బనగానపల్లె, జూన్ 2, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ను కించపరిచేలా వేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం పోలీసులకు, ఎం.పి.డి.ఓ.కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు భాస్కర్ మాట్లాడుతు జనసైనికులను రెచ్చగొట్టేందుకు వైసిపి పార్టీకి చెందిన వ్యక్తులు పవన్కళ్యాణ్ను కించపరిచేలా బనగానపల్లె పట్టణంలో ఆర్ అండ్బి ఆఫీస్ మరియు ప్రభుత్వ హైస్కూల్, అవుకుమెట్ట దగ్గర ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారనివెంటనే తొలగించాలని తెలిపారు. విద్వేశాలు రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రతలకు భంగం కలిగేలా వేసిన వాటిని పంచాయితీ అధికారులు తొలగించాలని లేని పక్షంలో జనసేన పార్టీ తరుపున పెద్దఎత్తున రోడ్డుపై భైఠాయించి నిరసన తెలియజేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అజిత్రెడ్డి, షేక్షావలి, శేఖర్, రాజు, శంకర్, హాజీ, రాఘవేంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి హైకోర్టు న్యాయవాది లక్ష విరాళం

**ఆళ్లగడ్డ, జూన్ 2, ప్రభాతవార్త:** ఆళ్ల గడ్డ మండలం కొటకందుకూరులో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్రస్వామి ఆలయ నిర్మాణం కోసం హైకోర్టు న్యాయవాది గోగిసెట్టి నరసింహారావు శుక్రవారం రూ.1,00,116లు గ్రామ పెద్ద ఆర్ల లక్ష్మయ్య తదితరులు గుడి నిర్మాణానికి ఆర్థికసాయం చేయాలని కోరగా ఆయన వెంటనే నగదును అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయం చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు దాత నరసింహారావు తెలిపారు.

## ఆదోని వ్యాపారిని అరెస్టు చేసిన గుజరాత్ పోలీసులు

**ఆదోనిటౌన్, జూన్02, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణానికి చెందిన మహావీర్జైన్ను శుక్రవారం గుజరాత్ పోలీసులు ఆదోని పోలీసుల సాయంతో అరెస్టు చేశారు. టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుజరాత్ రాష్ట్రం సూరత్సిటీకి చెందిన విజయ రమాకాంత్మోర్యా అనే వస్త్ర వ్యాపారితో ఆదోని పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారస్థుడు మహావీర్జైన్ రూ.13 లక్షలు బట్టలు కొనుగోలు చేశాడని తెలిపారు. సూరత్లోని వ్యాపారికి బట్టలు కొనుగోలు చేసిన రూ.13 లక్షలు ఇవ్వకుండా మోసం చేసి తిరుగుతున్నాడన్నారు. ఈ విషయంపై విజయ రమాకాంత్మోర్యా ఈ యేడాది మార్చి 24వ తేదీన సూరత్లో ఫిర్యాదు చేశాడన్నారు. సూరత్(గుజరాత్) పోలీసులు అరెస్టు వారెంట్తో టూటౌన్ పోలీసుల సహకారంతో శుక్రవారం ఆదోనిలో ఉంటున్న మహావీర్జైన్ను అదుపులోకి తీసుకుని వెంట తీసుకెళ్లినట్లు చెప్పారు.

## లైంగిక వేధింపులకు పాల్పడిన భాజపా ఎంపిని అరెస్టు చేయాలి

**నంద్యాల టెక్కె, జూన్ 02, ప్రభాతవార్త:** మహిళా రెజ్లర్ల (మల్లయోధులు)పై లైంగిక వేధింపులకు పాల్పడిన భాజపా ఎంపి బ్రిజ్భూషణ్ చరణ్సింగ్ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసిన అరెస్టు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీనివాస్సెంటర్ సర్కిల్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదరి ్శ రంగనాయుడు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని గత కొన్ని రోజులుగా ఢిల్లీలో రెజ్లర్లు ఆందోళన చేపడుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకవడం సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ భేటీ పడావో... బేటీ బచావో నినదిస్తుంటే మరోవైపు భాజపా ఎంపి రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని తెలిసినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. దేశం కోసం ఎన్నో పతకాలు సాధించిన మహిళా క్రీడాకారులపై ఎంపి చేసిన అసభ్య సంఘటనను దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా క్రీడాకారులు సంఘీభావం ప్రకటించినా దేశ ప్రధాని నరేంద్రమోదీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఇప్పటికైనా ప్రధాని భాజపా ఎంపిని అరెస్టు చేసి పార్లమెంటు సభ్యత్వం రద్దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాబాఫకృద్దీన్, సోమన్న, నాగరాముడు, ఎ.నారాయణమ్మ, డి.శ్రీనివాసులు, భూమని శ్రీనివాసులు, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ, టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించాలి

**కర్నూలు మున్సిపల్, జూన్ 2, ప్రభాతవార్త:** ఇందిరమ్మ, టిడ్కో గృహాలకు మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు అప్పజెప్పాలని హౌసింగ్ కార్పొరేషన్ పిడిని ఇందిరమ్మ గృహ లబ్దిదారుల సాధన సమితి కన్వీనర్ జగన్నాథం తెలిపారు. ఈసందర్భంగా జగన్నాథం, పి రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ కర్నూలు నగరానికి కూత వేటు దూరంలో ఉన్న జగన్నాథ గట్టులో 2009 సంవత్సరంలో 8431 గృహాలు ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించారు. అందులో భాగంగానే లబ్దిదారులు మూడు రకాల స్కీంల ద్వారా ఇళ్ల నిర్మించుకున్నారు. మరికొంత మంది స్లాబులు పూర్తి చేసుకున్నారు. మరి కొంత మంది బేస్ మట్టం లెవెల్ మరియు లిమిటెడ్ లెవెల్మాత్రమే పూర్తి చేసుకున్నారు. అయితే మౌలిక సదుపాయాలైన మంచినీటి సౌకర్యం, మురుగునీటి సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది దీని వల్ల ప్రజలు పూర్తి స్థాయిలో అక్కడ నివాసం చేసే పరిస్థితి లేదు. పూర్తికానటువంటి ఇళ్ళకు ప్రభుత్వం తక్షణమే స్పందించి మౌలిక వసతులు కల్పించి పేదోడి సొంతింటి కలలు నేరవేర్చేందుకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి సి మహేష్, నగర కార్యవర్గ సభ్యులు బిసన్న, ఈశ్వర్, కిట్లు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరులో మన ఇతిహాసాలు సంస్కృతి వైభవం



**ఆస్పరి, జూన్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో గత నాలుగురోజులుగా మన ఇతి హాసాలు సాంస్కృతిక వైభవాలను గ్రామాల్లో నిర్వహిస్తే వేల సంవత్సరాల పూర్వమే మానవ సంబంధాలను నేటి యువతరానికి అందించాల్సిన భాద్యత దేశంలో పుట్టిన ప్రతిపౌరుడిపై ఉందని తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి శాఖ ఆధ్వర్యంలో 4రోజులుగా స్థానిక భజన మండలిచే భజనలు, ఈఆర్కెవి ప్రసాద్చే ధార్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేయడంతో భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉదయం గోవుకు గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లు వెంకటరెడ్డి మాట్లాడుతూ టిటిడి దేవస్థానం నిర్వహించే ప్రతి ధార్మిక కార్యక్రమాలను ప్రతి గ్రామంలో నిర్వహిస్తే గ్రామాలు చాలా ఆనందంగా ఉంటాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు లేకపోవడంతో గ్రామాలోని ప్రజలు పాతపద్దతులను మరిచిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోయాజక్షప్ప, శ్రీరామ సేవ ఆశ్రమ నిర్వాహకులు లక్ష్మీకాంత్రెడ్డి, చంద్రారెడ్డి, రామచంద్రరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎవర్గ్రీన్ పాఠశాల కరస్పాండెంట్ బి వెంకటేశ్వర్లు, తిమ్మన్న, అంజినేయ, చిన్న పక్కీరప్ప, అంజినేయ భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన 22వ కెసిటిఆర్ క్రికెట్ టోర్నమెంట్

– టోర్నీని ప్రారంభించిన కెసి తిమ్మారెడ్డి వారసులు



**హొళగుంద, జూన్ 2, ప్రభాతవార్త :** ఇంగళదహాల్ గ్రామంలో గ్రామ అధిపతి గ్రామ సేవకుడిగా ఎన్నో సేవలు చేసినటువంటి వ్యక్తి స్వర్గీయులు కెసి తిమ్మారెడ్డి జ్ఞాపకార్థం గ్రామంలో టెన్నిస్ బాల్ ఓపెన్ టోర్నమెంట్ను తిమ్మారెడ్డి వారసులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం మ్యాచ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి వారసులు కార్తీక్రెడ్డి, సందీప్రెడ్డి, వైస్ ఎంపిపి కెంచెప్ప, ఎంపిటిసి మల్లికార్జునలు మాట్లాడుతూ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలకు తమవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని అలాగే ఈ పోటీలలో గెలుపోటములను అందరు సమానంగా స్వీకరించాలన్నారు. ఎలాంటి గొడవలు లేకుండ ఐక్యమత్యంతో ఆడాలని కోరారు. మొదటి మ్యాచ్ పెద్దహరివాణం వర్సెస్ ఎండి హళ్లి జట్లు తలపడ్డాయి. ఇందులో ఎండి హళ్లి జట్టు 71పరుగులు చేయగా పెద్దహరివాణం జట్టు 72పరుగులు చేసి విజయం నమోదు చేసుకుంది. మ్యాన్ ఆఫ్ది మ్యాచ్ పెద్దహరివాణం జట్టు సభ్యుడు వెంకటేష్ నాలుగు వికెట్లు తీసి అందుకున్నారు. అదేవిధంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ఎస్ఐ శ్రీనివాసులు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభినయ్ రెడ్డి, వినయ్ రెడ్డి, హర్ష రెడ్డి, ఆర్గనైజర్లు ఎంపిటిసి మల్లికార్జున, తిమ్మప్ప, మాస, వీరేష్, రాజు, గ్రామపెద్దలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంట అగ్నికి ఆహుతి



**మద్దికెర, జూన్ 2, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో యడవలి గ్రామానికి వెళ్లే రోడ్డు సమీపాన బేల్దారి బాబయ్య తనకున్నటువంటి మూడు ఎకరాల పొలంలో మొక్కజొన్న పంట సాగు చేశాడు. పంట దశ పూర్తి అయిపోయి నూర్పిడి చేసేందుకు శుక్రవారం యంత్రాన్ని తీసుకుని వెళ్లగా అప్పటికే పంట మొత్తం కాలి బూడిదై కనిపించింది. లబోదిబోమంటూ భాదితుడు కన్నీటి పర్యాంతమయ్యాడు. రైతు పొలం చుట్టుపక్కల తిరగగా పక్క పొలంలో ఉన్న రైతు సద్ద పంట సాగు చేశాడు అదే పొలంలో తిక్క మొక్కలు విచ్చలవిడిగా ఉండడంతో వాటికి ఉదయం నిప్పు పెట్టి వెళ్లాడు. ఆ నిప్పు మెరుపులతో పక్క పొలంలో సాగుచేసిన మొక్కజొన్న పంటకి తాకి ఆ పంట అగ్గి పాలైంది. సుమారు రూ.4లక్షల మేర నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపాడు. ప్రభుత్వమే రైతును ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

## నొస్సంలో చెరువు పనులను పరిశీలించిన వెరిపికేషన్ బృందము



**కోవెలకుంట్ల, జూన్ 2, ప్రభాతవార్త :** సంజామల మండలం లోని నొస్సం గ్రామంలో అమృత సరోవరము పనులను జిల్లా వెరిపికేషన్ పనులను టీం సభ్యులు బాస్కరుబాబు, డిప్యుటి ఎగ్జిక్యూటివ ఇంజనీరు సిహెచ్ సాంబశివరావు పరిశీలించారని ఎపిఓ రవిప్రకాశ్ చెప్పారు. అలాగే మండలంలోఇన నట్లకోత్తూరు, అక్కంపల్లె, మిక్కినేనిపల్లె గ్రామాల్లో జరిగే పనులను వారు పరిశీలించారు.

## తృటిలో తప్పిన ప్రమాదం

**వెలుగోడు, జూన్ 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో గురువారం రాత్రి గాలి వాన భీభత్సా నికి పట్టణంలో పలుచోట్ల చెట్లు నేలకూలాయి. నంద్యాల రహదారిలోని పోస్టాఫీసు సీపంలో భారీ కానుగచెట్టు వేర్లతో సహా గాలికి లేచి ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి ఇంటిపై పడడంతో ముందు ఉన్న రేకులు అన్ని ధ్వంసం అయ్యాయి. అయిన ఎవరికి ప్రమాదం జరగక పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. సంబంధిత అధికారులు వెంటనే కూలిన చెట్లను తొలగించాలని స్థానికులు కోరారు.

## మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి



**ఆత్మకూరు, జూన్ 2, ప్రభాతవార్త:** ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా వై.యస్.జగన్ మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని మమున్సిపల్ వర్కర్స్‌అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు నాగభూషణం, నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రచార జాత శుక్రవారం ఆత్మకూరు చేరుకుంది. గౌడ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతు రాష్ట్రంలోని 123 కార్పోరేషన్స్, మున్సిపాల్టి, నగర పంచాయితీలో దాదాపు 40 వేల మంది కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారని, రాష్ట్ర జనాభాలో 40 శాతం మంది కార్మీకుఉలు ప్రజలకు సేవలు అందిస్తున్నారని, వీరికి 010 ద్వారా జీతాలు ఇవ్వాలని వారుయ డిమాండ్ చేశారు. సమస్యల సాధనకై మే 31 నుండి ఈ నెల 9వ తేదీ వరకు ప్రచార జాతను కార్మీకులు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు ముత్యాలరావు, కమిటీ సభ్యులు నాగరాజు, లక్ష్మీనారాయణ, రజాక్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు-ఎస్పై చంద్రశేఖర్‌రెడ్డి

**వెల్దుర్తి, జూన్2, ప్రభాతవార్త :** ప్రజల శాంతిభద్రతలకు ఎవరైనా సరే విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వెల్దుర్తి ఎస్సై పి.చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన మట్కా,పేకాట,నాటుసారా,బెల్టుషాపువంటి వాటిని ఎవరైనా నిర్వహిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలని ఎస్సై మండల ప్రజలను కోరారు.వీటి నిర్మూలనకు ప్రజలు సహకారం అందించాలన్నారు.ఎవరైనా మద్యం సేవించిన వారు,అల్లరిమూకలు,ఆకతాయిలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుంటే 9121101118 అను నెంబర్‌కు ఫోన్ చేయాలని ఎస్సై ఈ సందర్భంగా సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.రాత్రి 10 గంటలు దాటి రోడ్లపై కేకలు వేస్తూ,అతివేగంగా బైక్‌లు నడుపుతూ తిరిగిన వారిపై ప్రత్యేక పోలీస్ నిఘా ఉంచామన్నారు.వేడుకల సందర్భంగా మందుబాబులు అర్ధరాత్రి సమయంలో డిజెల ముందు నృత్యం చేస్తూ పబ్లిక్ న్యూసెన్స్ చేసినను అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.అదేవిధంగా మీరు ఎదుర్కొనే సమస్యలపై మహిళలు పోలీసులకు సమాచారం ఇవ్వలేని పక్షంలో మీ గ్రామ సచివాలయంలో ఉండే మహిళ పోలీస్‌కు తెలుపవచ్చన్నారు.

## బాల నాగన్న కుటుంబాన్ని పరామిర్శస్తున్న శాప్ చైర్మన్



**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని 21వ వార్డు కురువపేటలో గృహసారధిగా పనిచేస్తున్న బాల నాగన్న ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో శుక్రవారం శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నాగన్న నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి మేము అండగా ఉంటామని అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. శాప్ చైర్మన్‌తో పాటు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ వైకాపా నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్ కొరకు దరఖాస్తు చేసుకోండి

**దేవనకొండ, జూన్ 2, ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడిగా పనిచేయుటకు గెస్ట్ లెక్చరర్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె వీరేశప్ప శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీ లోపు ఎంఎస్‌సి(జువాలజీ) అర్హత ఉన్న వారు వారి బయోడేటా అప్లికేషన్ అర్హతకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికేట్లతో కార్యాలయం నందు ఈ నెల 5వ తేదీ సాయంత్రంలోపు అందచేయాలన్నారు. నెలకు గౌరవ వేతనం రూ.10వేలు ఇవ్వబడునని తెలిపారు.

## కడుమూరులో తాగునీటి సమస్య పరిష్కారం



**మిడుతూరు, జూన్02, ప్రభాతవార్త ;** మండలంలోని కడుమూరు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్‌సింగ్, సర్పంచ్ జీవరత్నం తెలిపారు. గ్రామంలోని పలు వీధులకు నీటి సరఫరా చేసే సంబంధిత మోటారు మరమ్మతులకు గురికావడంతో వెంటనే మరమ్మతులు చేపట్టడంతో గ్రామంలో నీరు సరఫరాకు కలిగిన అంతరాయం తొలగిపోయింది. పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ వెంటనే స్పందించి సమస్య పరిష్కరించడంతో స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## వార్తపత్రికలు చదవడంతో చాలా విషయాలు తెలుస్తాయి

**వెల్దుర్తి, జూన్2, ప్రభాతవార్త :** వార్త పత్రికలు చదవడంతో చాలా విషయాలు తెలుస్తాయని గ్రంథాలయాధికారిణి కవితబాయి అన్నారు.స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆమె శుక్రవారం విద్యార్థులతో వార్త,మాస, వారపత్రికలను చదివించారు.దీంతో పోటీపరీక్షలకు ఉపయోగపడే సమాచారం,జిల్లా,మండల,రాష్ట్ర,దేశంలో జరుగుతున్న అనేక విషయాలు తెలుసుకోవచ్చునన్నారు.నిత్యం వార్తపత్రికలు చదవడం నేర్చుకోవాలని వారికి ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ సభ్యులు హరిసింహానాయుడు,పాఠకులు ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మేనిఫెస్టోతో భవితకు భరోసా



**ఆస్పరి, జూన్ 2, ప్రభాతవార్త :** టిడిపి మేనిఫెస్టోతో భవితకు భరోసా తెలుగుదేశం పార్టీ కల్పిస్తుందని మాజీ ఎంపిటిసి మల్లికార్జున,టిడిపి నాయకులు సతీష్‌కుమార్,యూత్ కన్వినర్ రాఘవేంద్రలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఆస్పరిలో టిడిపి ఆద్వర్యంలో స్థానిక గాంధీ పార్కులో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధి లక్ష్యంగా 20లక్షల ఉద్యోగాల భర్తీ,నిరుద్యోగ యువతకు రూ.3వేలు,18నుంచి 59సం॥లలోపు మహిళలకు రూ.1500లు ఆర్థిక సాయం,ఆర్టీసి బస్సులలో ఉచిత ప్రయాణం,దీపం పథకం కింద ఏడాదికి 3సిలిండర్లు ఉచితం,ఎస్‌సి,ఎస్‌టిలకు రక్షణ చట్టాల వంటి వాటిని మహానాడులో టిడిపి నాయకుడు చంద్రబాబు ప్రకటించారన్నారు. ఈ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లి 2024ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పూజారి మహేష్,మారేష్,మహానంది,మల్లేష్,రంగస్వామి,సంజీవ, శంకర్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## 010 ద్వారా జీతాలు చెల్లించాలి



**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా కార్మీకులకు 010 ద్వారా జీతాలు చెల్లించాలని అలాగే సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్, సంక్షేమ పథకాలు అందజేశాలని మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, ఉపాధ్యాక్షులు నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం హామీల అమలు కొరకు మున్సిపల్ కార్మీకుల రాష్ట్ర ప్రచార జాత నందికొట్కూరు చేరుకుంది. పటేల్ సెంటర్‌లో పట్టణ కార్యదర్శి గోపాలక్రిష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రాష్ట్ర జనాభాలో 40శాతం ఉన్న మున్సిపల్ పారిశుద్ద, ఇంజనీరింగ్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మీకుల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సి.ఎం.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ప్రజలకు పారిశుద్యం తాగు నీరు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ నెల 10వ తేదీన విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన సమస్యలపైన భారీ ఎత్తున ధర్నా చేయడం జరుగుతుందన్నారు. అప్పటికి కార్మీకుల సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెలోకి వెళ్ళేందుకు సిద్దం అవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భాస్కర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షురాలు జయరామి, నాగన్న, ఆంజినేయులు, కార్మీకులు పాల్గొన్నారు.

## దుర్వేశిలో ఓటర్ వెరిఫికేషన్



**గడివేముల, జూన్02, ప్రభాతవార్త ;** తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఓటర్ వెరిఫికేషన్‌లో భాగంగా గడివేముల మండలంలోని దుర్వేశి గ్రామంలో శుక్రవారంనాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు అంగజాల కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో ఓటర్ వెరిఫికేషన్ నిర్వషహించారు. అంగజాల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఓటర్ వెరిఫికేషన్ వల్ల గ్రామాల్లో చనిపోయిన ఓటర్లను తీసివేయడం, కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం, కుటుంబాల వారీగా విడిపోయిన ఓటర్లను హౌస్ మ్యాపింగ్ చేయడం సాధ్యపడుతుందన్నారు. ఈ సమావేశంలో బూత్ ఇన్‌చార్జిలు అంగజాల శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, మద్దయ్య, నియోజకవర్గ ఐ టీడీపీ వైస్ ప్రెసిడెంట్ బీవీఎన్ రాజు, దుర్వేశి ఐటీడీపీ రాజశేఖర్, ఉప్పరి రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోగోలు గ్రామ రైతుసంఘం నూతన కమిటీ ఎన్నిక

**వెల్దుర్తి, జూన్2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బోగోలు గ్రామ రైతుసంఘం (ఏఐకెఎస్)నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ,రైతుసంఘం నాయకులు మాధవ క్రిష్ణ శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సమస్యలపై రైతుసంఘం నిరంతర పోరాటం చేస్తుందన్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యలపై సైతం పోరాడుతామన్నారు.బోగోలు రైతుసంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా జె.వి.వెంకటేశ్వరరెడ్డి,కార్యదర్శులుగా కుళ్లాయప్ప,చిన్నగిడ్డయ్య,ఉపాధ్యక్షులుగా బోయలక్ష్మన్న,శివరాముడు,రామన్న,సహాయ కార్యదర్శులుగా చెన్నకేశవులు,జమ్మన్నతో పాటు మరికొందరిని ఎన్నుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి డి.రాజు,రైతుసంఘం అధ్యక్షులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**దేవనకొండ, జూన్ 2, ప్రభాతవార్త :** మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యాధికారి అరుణజ్యోతి,మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబాలు సిబ్బందికి సూచించారు. శుక్రవారం మలేరియా మాసోత్సవాల్లో భాగంగా దేవనకొండ పిహెచ్‌సిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా మాట్లాడుతూ మలేరియా మాసోత్సవాలు జూన్ 30 వరకు ప్రతి సచివాలయ పరిధిలో జరుపుతున్నట్లు తెలిపారు. అలాగే మలేరియా వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించినట్లయితే మలేరియాను అరికట్టవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద య సిబ్బంది,ఆశలు పాల్గొన్నారు.

## వైసిపి వేసిన ఫ్లెక్సీలో పవన్ కళ్యాణ్ బొమ్మ తొలగించాలి : జనసేన పార్టీ ఇంఛార్జ్ లక్ష్మణ్ణ



**మంత్రాలయం, మే 2, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో వైసిపి పార్టీ నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కించపరిచే విధంగా వేసిన ఫ్లెక్సీలో పవన్ కళ్యాణ్ బొమ్మను తొలగించాలని జనసేన పార్టీ ఇంఛార్జ్ లక్ష్మణ్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం స్థానిక పోలీసులకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ణ మాట్లాడుతూ మంత్రాలయంలోని రాఘవేంద్ర సర్కిల్‌లో పేదలకు పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధం అనే పేరుతో వెలసిన ఫ్లెక్సీలు పవన్ కళ్యాణ్,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానుల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయన్నారు.పల్లకీలో చంద్రబాబును,లోకేష్‌ను పవన్ మోస్తున్నట్లు వేయడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంపై రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీ నిరసన చేపట్టినట్లు పేర్కొన్నారు.ఇందుకు గాను స్థానిక పోలీసులు సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు యేసేబు, వెంకటేష్,రాఘవేంద్ర,అరిలి చిన్న,ఖాసిం,హుసేని,గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బసిరెడ్డి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఔదార్యం



**నందికొట్కూరు, జూన్ 2, ప్రభాతవార్త:** పట్టణంలోని బసిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాల విద్యార్థుని, విద్యార్థులు అమ్మ అంధుల పాఠశాల విద్యార్థులకు తమ వంతు సహాయంగా రూ.18 వేలు ఆర్థిక సహాయం అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. శుక్రవారం విద్యార్థులు అందరు కలిసి రూ.15వేలు ఇవ్వగా కళాశాల యాజమాన్యం రూ.3 కలిపి రూ.18 వేలను అంధుల పాఠశాల వార్డెన్‌కు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, కరస్పాండెంట్ వి.ఎన్.సత్యనారాయణ, డైరెక్టర్ రమేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జాన్ ఏలిషాబాబు పాల్గొన్నారు.

## పోలీస్ సంక్షేమానికి పెద్ద పీట




**నంద్యాల క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో నిమగ్నమైన పోలీస్ సిబ్బందికి పోలీస్‌శాఖ పెద్ద పీట వేసిందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన ఎస్పీ కార్యాలయంలో రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్‌రెడ్డి అదేశాల మేరకు పోలీస్ సంక్షేమ దివాష్ గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది, హోంగార్డు వారి యొక్క సమస్యలను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డికి వినతులు ఇచ్చారు. స్వయంగా స్వీకరించిన ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా ఇచ్చారు. విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా సమస్యలను తొలగిస్తు ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చేయడమే లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏఓ నిజాముద్దిన్, సిసి నాగరాజులు పాల్గొన్నారు.

## కాలుష్యం తగ్గించండి - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :** పర్యావరణం పై కాలుష్య ప్రభావాన్ని తగ్గించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి సంబందించిన పర్యావరణ రక్షణ – ప్లాస్టిక్ నిర్మూలన పోస్టర్ ను ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతిక మండలి, విద్యా శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ప్రజలలో అవగాహన కల్పించడంతో పాటు సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించే దిశగా అడుగులు వేయాలన్నారు. అందుకు గాను విద్యార్థి దశ నుండే పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులకు ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ గ్లాసెస్ కి బదులుగా స్టీల్ బాటిల్స్, స్టీల్ గ్లాసెస్ తప్పనిసరిగా వినియోగించేలా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నేటి పారిశ్రామికీకరణ యుగంలో, పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యం పెరుగుతున్న కాలుష్య సమస్యలను అధిగమించడానికి ఏకైక మార్గం ప్రపంచవ్యాప్తంగా పర్యావరణాన్ని పచ్చగా మార్చడం అందుకే ప్రతి ఒక్కరూ వీలైనని మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి అన్నారు . చెట్ల సంరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రతి సంవత్సరం కొత్త థీమ్‌తో జరుపుకుంటారని, ఈసారి ప్రపంచ పర్యావరణ దినోత్సవం-2023 థీమ్ ఖిబీట్ ప్లాస్టిక్ పొల్యూషన్‌ఖి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అప్పలకొండ,జిల్లా విద్యా శాఖ అధికారి రంగా రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ పిఓ వేణుగోపాల్, జిల్లా సైన్స్ ఆఫీసర్ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర సహాయ మంత్రిని వర్మను కలసిన బిజేపి నాయకులు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్02, ప్రభాతవార్త :** శ్రీశైల శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థమై శుక్రవారం నాడు వచ్చిన కేంద్ర సహకార సంఘాల మరియు ఈశాన్య రాష్ట్రాల అబివృద్ధి కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్.వర్మను శ్రీశైల మండలం బిజేపి ఆధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, బిజేపి ఎస్సిమొర్చా రాష్ట్ర కార్యవర్గ సంభ్యులు దారివేముల శ్రీనివాస్,బిజేపి సీనియర్ నాయకులు అబ్బరాజు వంశీకృష్ణలు మంత్రిని మర్యాదపూర్వకంగా అతిది గృహం వద్ద కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## విశేషంగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్02, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం శుక్రవారంనాడు సాయంకాలం శ్రీస్వామిఅమ్మవార్లకు దేవస్థానం ఊయల సేవ వైభవంగా నిర్వహించడం జరిగింది.ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి,మూలా నక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్నికాంక్షిస్తూ_ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడపచార పూజ జరిపించబడింది.తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది.ఊయలసేవను పురస్కరించుకోని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పలంకరణ,పుష్పార్చనలు జరిపించబడ్డాయి.

## బాధితులకు ప్రభుత్వ ఆర్థిక సహాయం అందజేసిన కలెక్టర్

**పత్తికొండ పర్యటనలో ముఖ్యమంత్రికి సమస్యలను విన్నవించుకున్న బాధితులు**

**ఆర్థిక సహాయంపై ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన బాధితులు**



**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా పత్తికొండలో వైయస్సార్ రైతు భరోసా పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి బాధితులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. బాధితుల సమస్యలను ఓపిగ్గా విని రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందచేయాలని కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు శుక్రవారం 9 మంది బాధితుల కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ డా.జి. సృజన తన కార్యాలయంలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందచేశారు.పత్తికొండకు చెందిన కె.సావిత్రికి ఎనిమిది నెలల నుంచి గుండె మరియు ఊపిరితిత్తుల సమస్య ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎదుట తన సమస్యను విన్నవించుకున్నారు. కౌతాళ మండలం తోవి గ్రామం చెందిన టి నరసింహులు తను పేదరికంతో ఉన్నానని, కుమారునికి అనారోగ్య కారణంగా వైద్యం చేయించేందుకు ఆర్థిక సాయం అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం అందజేశారు. కర్నూలు నగరానికి చెందిన మెహరున్నీసా తన కుమార్తెకు కిడ్నీ సమస్య ఉందని, అలాగే తన కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి తన సమస్యను విన్నవించుకున్నారు. మద్దికెర మండలం, గురజాల గ్రామం చెందిన పి దిలీప్ కుమార్ రెడ్డి తాను తలసేమియా వ్యాధితో బాధపడుతున్నానని, నెలకు రెండుసార్లు రక్తం ఎక్కించుకోవలసి వస్తుందని,. ఆపరేషన్ చేయించుకునేందుకు ఆర్థిక సోమత లేక ఇబ్బందులు పడుతున్నానని తనను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. నందవరం మండలం, సోమల గూడూరు గ్రామం చెందిన బోయ నర్సింహులు తనకు కుడి కాలు, కుడి చేయి పని చేయడం లేదని, తనకు ఆర్థిక సహాయం అందజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారుపత్తికొండ మండలం, నక్కల దిడ్డి గ్రామానికి చెందిన కె.రంగమ్మ వికలాంగత్వంతో ఉన్న తన కుమార్తెకు ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు.ఆలూరు మండలం, కోటవీధి కి చెందిన పి. చిదానందం తన కుమారుడు ఈరన్న కు కడుపునొప్పి సమస్య ఉందని,ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. ఆదోని మండలం, ఆదోని గ్రామానికి చెందిన కురవ లక్ష్మి తన కుమార్తెలు ఇరువురికి సరిగా చూపు కనపడక అందత్వంతో బాధపడుతున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు.పత్తికొండ మండలం, పత్తికొండ గ్రామం ఎల్ మహేష్ తన కుమార్తె మూగ మరియు చెవిటి బాధతో ఇబ్బంది పడుతుందని తనను ఆదుకోవాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించుకున్నారు. సమస్యలను విని మానవతా దృక్పథంతో ఇంత తొందరగా ఆర్థిక సహాయం అందజేయడం పై రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా కలెక్టర్ కు బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు.

## ఉపాధిలో వింతలు ఏమి లేవు

**మద్దికెర, జూన్ 2, ప్రభాతవార్త :** మద్దికెర మండల పరిధిలోని పెరవలి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిలో జెసిబి ద్వారా రాత్రి సమయంలో పనులు చేపడుతున్నారు అనే శీర్షిక గత నెల 31న ప్రభాతవార్త పత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనానికి అధికారులు,ఫీల్డ్ అసిస్టెంట్ శివ,టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్‌లు వివరణ ఇవ్వడం జరిగింది. కిందిస్థాయి నుండి పైస్థాయి అధికారులకు మామూలు అందడం లేదని ఉపాధిలో వింతలు ఏమీ లేవన్నారు. గ్రామంలో జెసిబిల ద్వారా అసలు ఉపాధి హామీ పనులు చేపట్టడం లేదన్నారు. ఉపాధి కూలీలకు కొందరు మేటీలు నచ్చక గ్రామంలో ఉపాధి కూలీలు గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. మేటీలువారి పనిని వారు చేసుకుంటూ వెళ్తున్నారని ప్రతిరోజు తనిఖీకి వెళ్లి దస్త్రాలు పరిశీలించడం జరుగుతోందన్నారు. గ్రామంలో ఉపాధి కూలీకి వచ్చిన వ్యక్తికి మాత్రమే వేతనం వేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో కొందరు కూలీలు అపోహ సృష్టిస్తున్నారని ఫిర్యాదు చేస్తే వారిపై తగు చర్యలు కూడా తీసుకుంటామన్నారు.

## సిఎం వైఎస్ జగన్ రైతుల పక్షపాతి



**తుగ్గలి, జూన్ 2, ప్రభాతవార్త :** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అని వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, విద్యాకమిటీ చైర్మన్ గుతరఘులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరి రైతుభరోసా కేంద్రం నందు రాష్ట్ర ప్రభుత్వం సబ్సీడీపై రైతులకు అందించే వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తూ రైతులు ఆర్థికంగా ఉండేందుకు అనేక సంక్షేమ పథకాలను అందచేస్తున్నారన్నారు. ముఖ్యంగా రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులు సకాలంలో అందచేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. రైతు పెట్టే వాడిగా ఉండాలి తప్ప చెయ్యి పట్టేవాడిగా ఉండకూడదు అన్నది జగనన్న ఆశయమని అలాంటి ఆశయంతో వచ్చిన ప్రభుత్వం తమదని వారన్నారు. ఈ కార్యక్రమంలో రైతుభరోసా కేంద్రం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చని వైసిపి



**హొళగుంద, జూన్ 2, ప్రభాతవార్త :** వైసిపి పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని నేషనల్ కౌన్సిల్ మెంబర్ చిదానంద,ఆలూరు తాలుక కన్వీనర్ డిఎం వెంకటరాముడులు అన్నారు. శుక్రవారం బిజెపి ఆద్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండలానికి సంబం ధించిన సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అనంతరం మండల కమిటీ ఆద్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సమావేశంలో మండలానికి చెందినటువంటి మండల కమిటీ సభ్యులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయ రోగప్పను అరెస్టు చేసి దళితులకు న్యాయం చేయండి

### - ఎస్‌సి,ఎస్‌టి కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్



**మంత్రాలయం, జూన్ 2, ప్రభాతవార్త :** మంత్రాలయం మండలం మాధవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన జడ్‌పిటిసి తనయుడు బోయ రోగప్పను వెంటనే అరెస్టు చేసి దళితులకు న్యాయం చేయాలని ఎస్‌సి,ఎస్‌టి కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పోలీసులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఆయన పర్యటించారు. గ్రామానికి చెందిన ఎస్‌సి మహిళను బోయ రోగప్ప అనే వ్యక్తి అపహరించిన విషయం ఎస్‌సి,ఎస్‌టి కమీషన్ చైర్మన్ దృష్టికి భాదితులు తీసుకొచ్చారు. ఇప్పటికే రోగప్పపై ఎస్‌సి,ఎస్‌టి కేసు నమోదైంది. అయితే పోలీసులు,అధికారుల నిర్లక్ష్యం కారణంగా నేటివరకు రోగప్పను అరెస్టు చేయకపోవడంపై చైర్మన్ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగప్పపై మరో రెండు కేసులు అదనంగా నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా ఎస్‌సి కాలనీలో ఉన్న రోగప్ప గృహాన్ని వేరే వారికి విక్రయించి రోగప్ప వేరే గృహంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌సి,ఎస్‌టి కేసు నమోదైనా నిర్లక్ష్యం వహిస్తుండడం సమంజసం కాదని తెలిపారు.

## గడప గడప నిదులతో.. వీదులకు మహర్దశ

**కోవెలకుంట్ల, జూన్ 2, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో అయా గ్రామాల్లో వీదులుకు మహర్దశ పట్టిందని కోవెలకుంట్ల మేజరు పంచాయితీ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. పట్టణ్ణఓని గాందీనగరులో నిర్మిణము చేస్తున్న సిసిరోడ్డు అయన శుక్రవారము పరిశీలించారు. చాలా కాలంలగా ఈ కాలనీలోని ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని వారికి ఇబ్బందులు మన ముఖఖ్యమంత్రి గడప గడపకుఏ మన ప్రభుత్వం కార్యక్రమంలో తీరిందని చెప్పారు.



## చంద్రబాబు సమక్షంలో తిక్కారెడ్డి జన్మదిన వేడుకలు



**మంత్రాలయం, మే 2, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ టిడిపి పార్టీ ఇంఛార్జ్ తిక్కారెడ్డి జన్మదిన వేడుకలను టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సమక్షంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అమరావతిలోని టిడిపి పార్టీ కార్యాలయంలో తిక్కారెడ్డి చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబు కేక్ కట్‌చేసి తిక్కారెడ్డికి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని చంద్రబాబు తిక్కారెడ్డిని ఆశీర్వదించారు. అనంతరం తిక్కారెడ్డి చంద్రబాబును దుశ్శాలువా, పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.

## రైల్వే సేవలు మరింత ముందుకు

**–స్టేషన్ అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా కృషి**



**నంద్యాల విద్య, జూన్ 2, ప్రభాతవార్త:** దక్షిణమధ్య రైల్వే గుంటూరు డివిజన్‌లో భాగంగా నంద్యాల్లోని రైల్వేస్టేషన్‌ను దశలవారిగా ప్రణాళికాబద్ధంగా ఉన్నతాధికారుల అదేశాల మేరకు అభివృద్ధి చేస్తానని నంద్యాల రైల్వేస్టేషన్ మేనేజరుగా బాధ్యతలు చేపట్టిన వెంకటాద్రి దొరస్వామి తెలిపారు. గుంటూరు డివిజనల్ పర్సనల్ అఫీసర్ ఎం బాలాజీ నాయక్ ఉత్తర్వుల మేరకు బాధ్యతలు చేపట్టారు. గతంలో మేనేజర్‌గా పనిచేసిన వాహబ్ పదవీ విరమణ చేశారు. ఈస్థానంలో గాజులపల్లె రైల్వేస్టేషన్‌లో స్టేషన్ మాస్టర్‌గా ఉన్న దొరస్వామిని డివిజన్‌స్థాయిలో సీనియర్ అయినందున నంద్యాల స్టేషన్ మేనేజర్‌గా పదోన్నతి కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల్లో రైల్వేస్టేషన్ ఎంతో పురాతనమైందని ఇందులో ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేస్టేషన్ కూడ అధికారులు అధునీకరించారని తెలిపారు. రైల్వేస్టేషన్ దశలవారిగా ప్రయాణికుల కోసం అధునీక సౌకర్యాలతో కేంద్ర ప్రభుత్వం స్టేషన్ అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు. అలాగే హైస్పీడ్ రైళ్ల ప్రవేశపెట్టెందుకు విజయవాడ-కర్నూలు మీదుగా ట్రాక్ మరమ్మత్తులు చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల రాకపోకల కోసం నూతనంగా అధికారులు నూతన రైళ్ళను ప్రవేశపెడుతున్నారని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎస్‌సి కులాల రాజ్యాంగ ఫలాల కోసం పోరాటం



**ఆదోని, జూన్ 2, ప్రభాతవార్త :** ఏపి ఎస్‌సి జాబితాల గల 57ఉప కులాలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కుల కోసం పోరాటం చేస్తానని ఏపి ఎస్‌సి 57ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎస్‌సి, ఎస్‌టి రైట్స్ ఫోరం జాతీయ కన్వీనర్ నాగరాజులు అన్నారు. విజయవాడలో జరిగిన ఎస్‌సి ఉపకులాల సమావేశంలో జాతీయ అధ్యక్షుడు బైరి వెంకటేష్ మోచి తనను ఏపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎస్‌సి జాబితాలో ఉన్న కులాలకు రాజ్యాంగం ద్వారా కల్పించబడ్డ హక్కులు నేటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. ఎస్‌సి జాబితాలో ఉన్న వారికి కనీసం ఏపి రాష్ట్రంలో కులధృవీకరణ పత్రాలు మంజూరు కూడా అధికారులు చేయడం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 74సం॥లు పూర్తయినా రాజ్యాంగం యొక్క లక్షణం నెరవేయడం లేదన్నారు. ఇప్పటికీ ఎస్‌సి కుల జాబితాలో ఉన్న 57కులాల వారిని ప్రభుత్వం ఓటు వేసే యంత్రాలుగా చూస్తుందని ఆరోపించారు. ఎస్‌సి జాబితాలో ఉన్న అన్ని కులాల వారికి ధృవీకరణ పత్రాలు, సప్లై నిధులు అందేవిధంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్‌ల స్పూర్తితో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

## భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే భూమిపూజ



**కౌతాళం, జూన్02, ప్రభాతవార్త ;** అంబేద్కర్ వైఎస్సార్ సర్కిల్ పక్కన కనకదాసు విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి భూమిపూజ చేశారు. గతంలో కనకదాసు విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే స్థలాన్ని కేటాయించి నేడు భూమిపూజ చేపట్టారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి కురువ సంఘం నాయకులు ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. 2024లో తిక్కారెడ్డిపై నాలుగోసారి భారీ మెజార్టీతో బాలనాగిరెడ్డిని మరోసారి గెలిపించుకుంటామని కురువ సంఘం నాయకులు తలెఇపారు. అనంతరం ఎమ్మెల్యేకు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి, సహకార సంఘం నాయకులు దాట్ల కృష్ణంరాజు,, మండల ఎంపీపీ అమరేష , వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ ఎంపీటీసీ చౌదరిబసవరాజు, ఉప సర్పంచ్ తిక్కయ్య, హైస్కూల్ చైర్మన్ వడ్డే రామన్న, సర్పంచ్ పాల్‌దినకర్, సమ్మద్, కుంటనహాల్ శివరామ్, నారాయణ, హాల్వి చెన్నప్ప, హాల్వి సిద్ధన్నగౌడ, చూడి రమేష , ఉప్పరహాల్ కిష్టప్ప, చిరుతపల్లి నరసింహులు, కురువ సంఘం నాయకులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లాలో వైఎస్సార్ యంత్ర సేవా

- 159 రైతు గ్రూపులకు 96 ట్రాక్టర్లు, 01 కంబైన్డ్ హార్వెస్టర్ లు, 442 ఇతర వ్యవసాయ పరికరాల పంపిణీ
- బ్యాంకు ఖాతాలకు రూ.4.61 కోట్ల సబ్సిడీ జమ
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



**కర్నూలు, జూన్ 02, ప్రభాతవార్త :** వైఎస్సార్ యంత్ర సేవా పథకంలో భాగంగా 159 రైతు గ్రూపులకు 96 ట్రాక్టర్లు, 01 కంబైన్ హార్వెస్టర్లు, 442 ఇతర వ్యవసాయ పరికరాల పంపిణీ తో పాటు రూ.4.61 కోట్లు రూపాయలను 159 రైతు గ్రూపు బ్యాంకు ఖాతాలకు జమ అయిందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. మంగళవారం బళ్లారి రోడ్డులోని సెయింట్ క్లారెట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో వైఎస్సార్ యంత్ర సేవా పథకం మెగా మేళా - 2 పంపిణి కార్యక్రమం జరిగింది. గుంటూరు చుట్టుగుంట నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించి.... రైతులకు ట్రాక్టర్లు, కంబైన్ హార్వెస్టర్లు, ఇతర వ్యవసాయ పరికరాల మెగా పంపిణీతో పాటు రైతు గ్రూప్ బ్యాంక్ ఖాతాలకు సబ్సిడీ మొత్తాన్ని బటన్ నొక్కి జమ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, పాణ్యం శాసన సభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ బివై.రామయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ బెల్లం మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ యంత్ర సేవ పథకం క్రింద లబ్ధి పొందుతున్న రైతులకు స్వాగతం పలుకుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాముఖ్యత ఇవ్వడంతో పాటు ఎన్నో ఉపయుక్త పథకాలను ప్రవేశ పెట్టి తద్వారా వారి జీవన విధానాన్ని, జీవన ప్రమాణాన్ని మెరుగు పరుచుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రైతులను వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా సన్మానించుకుంటు, గౌరవించుకుంటు రైతులకు ఖరీఫ్ సీజన్ లో కురుసే వర్షాల కంటే ముందుగా వారికి అవసరమైన ట్రాక్టర్లు, కంబైన్డ్ హార్వెస్టర్లు, ఇతర పనిముట్లతో పాటు వారికి అవసరమైన ఇన్ పుట్ సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తూ రైతు జీవితాన్ని బాగు పరచడంతో పాటు వారి కుటుంబ ప్రమాణాలను పెంచుతుందన్నారు. కర్నూలు జిల్లాకు సంబంధించి ఈరోజు రైతులకు పంపిణీ చేసిన వైఎస్సార్ యంత్ర సేవ పథకంలో భాగంగా రూ.12.88 కోట్లు విలువ చేసే 96 ట్రాక్టర్లు, 442 వ్యవసాయ పనిముట్లు, 01 కంబైన్ హార్వెస్టర్ కలుపుకొని మొత్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాలకు అందే విధంగా 539 యంత్రాలు/పనిముట్లు పంపిణీ చేస్తూ 159 సిహెచ్చి గ్రూప్ రైతులకు రూ.4.66కోట్లు సబ్సిడీ మంజూరు చేస్తూ వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా మన జిల్లాలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు ట్రాక్టర్/పనిముట్ల రూపంలో 15లక్షల విలువ చేసే యంత్రాలను అందుబాటులో ఉంచుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో 50 శాతం తక్కువ వడ్డీతో బ్యాంకు రుణం, 10 శాతం రైతుల సహకారంతో పాటు, 40 శాతం సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఎంత బాధ్యతతో అయితే రైతులకు ఉపయోపడేలా వ్యవసాయ యంత్రాలను అందించారో అంతే బాధ్యతగా రైతులు అందరూ సద్వినియోగం చేసుకొని తద్వారా రైతులు లబ్ధి పొందాలని కలెక్టర్ రైతులకు సూచించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి అని, రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అని నమ్మిన మన ముఖ్యమంత్రి రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమం కొరకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు ప్రతి గ్రామ సచివాలయంలో వ్యవసాయ అధికారులను ఏర్పాటు చేశారని ఈ కేంద్రాల నుండి రైతులకు నాణ్యత కలిగిన విత్తనాలను, ఎరువులను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ యంత్ర సేవ పథకం ద్వారా సుమారు 12కోట్లు విలువ చేసే యంత్రాలను రైతులకు అందజేయడం జరిగిందన్నారు. గతంలో రైతులు ఎద్దులతో వ్యవసాయం చేసే వారని, కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితిలో గిట్టుబాటు ధర కావాలంటే యాంత్రికంగా వ్యవసాయం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం యంత్ర సేవ పథకం ద్వారా ట్రాక్టర్లు/పనిముట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ నిన్నటి రోజున పత్తికొండలో ఖరీఫ్ సీజన్ లో రైతులు ఆర్థికంగా ఎటువంటి ఇబ్బంది పడకూడదు అని వ్యవసాయానికి సన్నద్ధం కావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఐదో విడత రైతు భరోసా పథకం ద్వారా రైతులకు నగదు జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాలకు అర్హతే ప్రామాణికంగా వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. రైతులకు ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడానికి గాను అవసరమైన ట్రాక్టర్లు/పనిముట్లు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, ఎల్డిఎం రామచంద్ర రావు, డిసిసి డైరెక్టర్ రమణారెడ్డి, డిసిసిబి బ్యాంకు సిఈఓ రామాంజనేయులు, ఏడి లు, ఏవోలు, రైతులు పాల్గొన్నారు.

## గణేశ సదనము పరిశీలించిన ఉపముఖ్యమంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్02, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో టూరిస్ట్ బస్టాండు సమీపంలో భక్తుల వసతి కోస ం 224 గదుల సముదాయంను శుక్రవారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ లవన్నతో కలసి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తదుపరి ఈఓ లవన్న గణేష్ సదన నిర్మాణపు పనుల వివరాలను ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ గణేశ సదన్ ప్రాంగణానికి ప్రక్కలోనే ఎడమ వైపు గల ఆరుబయలు ప్రదేశంలో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రదేశాన్ని వీలైనంత మేరకు విస్తరించాలన్నారు. గణేష్ సదన్ భక్తులు గదులు పొందేటప్పుడు వేచిఉండేదుకు వీలుగా తగు సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదే విధంగా గణేష్ సదనం ప్రాంగణము నందు భక్తులకు ఆలయ వేళలు, ఆర్జితసేవల వివరాలు, విరాళాల పథకాలు మొదలైనవి తెలిసే విధంగా సమాచార బోర్డులను అందుబాటులో ఉంచలని తెలిపారు. భక్తులు విరివిగా విరాళాలు చెల్లించేందుకు వీలుగా ఈ నిర్మాణ ప్రతిపాదనను గురించి తగు ప్రచారాన్ని కూడా కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో ఈఈలు రామకృష్ణ, నరసింహారెడ్డి, బాస్కర్, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్, ఇన్‌చార్జ్ డిఈ చంద్రశేఖర్‌శాస్త్రి, ఏఈ బి.భవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్02, ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్లను శుక్రవారంనాడు కేంద్ర సహకార సంఘాల మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కేంద్ర సహాయ మంత్రి బి.ఎల్.వర్మ మల్లన్న దర్శనార్థమై శ్రీశైలం ఆలయం వద్దకు చేరుకునా న్నరు. వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ సహయ కార్యనిర్వహణాధికారి హరిదాసు, అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు. తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదశీర్వచనాలు వల్లించి తీర్ద ప్రసాదాలు అందించారు. తదుపరి ఆలయ అధికారులు శేషవస్త్రలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందించారు.

## మృతిచెందిన చక్రవర్తి కుటుంబాన్ని పరామర్శించి మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ



**ఉయ్యాలవా, జూన్ 2, ప్రభాతవార్త:** ఉయ్యలవాడ మండలంలోని తుడుమ లదిన్నె గ్రామానికి చెందిన బందెల చక్రవర్తి అనే యువకుడు గురువారం పిడుగుపాటుకు గురై మృతిచెందాడు విషయం తెలుసుకున్నమాజీ మంత్రి భూమా అఖిల ప్రియ శుక్రవారం గ్రా మానికి వెళ్లి మృతదేహానికి పూలమాల లు వేసి నివాళ్లు అర్పించారు. అర్పించా రు. అనంతరం వారికి రూ.10 వేలు ఆర్థికసాయం అందించి వారిని ఓదార్చారు. డిగ్రీ చదువుతున్న యువకుడు మృతిచెందడం చాల బాధకరమన్నారు.

## ఊరెళితే.. పోలీసులకు సమాచారం ఇవ్వండి

**- దొంగతనాల నివారణకు పోలీసుశాఖ చర్యలు**

**- డీయస్పీ శివనారాయణస్వామి**



**ఆదోనిటౌన్, జూన్02, ప్రభాతవార్త ;** ఎవరైనా విహార యాత్రకు గానీ, ఇతర ప్రాంతాలకు గానీ ఇంటికి తాళం వేసి వెళ్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని డీయస్పీ శివనారాయణస్వామి ప్రజలకు సూచించారు. గురువారం స్థానిక వన్టౌన్ పోలీస్‌స్టేషన్‌లో దొంగతనాలు జరగకుండా నివారణ చర్యలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈయనతో పాటు సీఐలు విక్రమసింహ, శ్రీనివాసనాయక్, నరసింహరాజు, ఎస్ఐ పీరయ్య, దిశా మహిళా పోలీసులు పాల్గొని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీయస్పీ మాట్లాడుతూ ఊరెళితే విలువైన బంగారం, నగదును సాధ్యమైనంతవరకు బ్యాంకు లాకర్‌లో భద్రపరుచుకోవాలన్నారు. లేదా మీ బంధువుల వద్ద గానీ ఇచ్చి వెళ్లాలన్నారు. అంతేగాకుండా మీ ఆభరణాలను మెరుగుపెడతామని ఇంటికి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని, తక్కువ ధరకు బంగారం, వెండి నగలను అమ్ముతామని చెప్పే వారిని అసలు నమ్మవద్దన్నారు. అలాంటి వారు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా మీ యొక్క ఆధార్, బ్యాంకు ఖాతా, పాన్‌కార్డు వివరాలను ఎట్టి పరిస్థితుల్లో ఇతరులకు ఇవ్వరాదని సూచించారు. సెల్‌ఫోన్‌లో ఓటీపీ నంబర్ల గురించి ఎవరైనా అడిగితే ఇవ్వవద్దని, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు, తమ సమీపంలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇంటికి భద్రతతో కూడిన వాకిళ్లు, కిటికీలు బిగించుకోవాలని, సాధ్యమైనంతవరకు తమ ఇళ్లకు సీసీ కెమెరాలను అమర్చుకుంటే దొంగతనాలు జరిగితే దొంగలను పట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. సైబర్ నేరాలు జరిగితే 1930కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాంటి వాటి జోలికెళ్లి ఇబ్బందులు పడవద్దన్నారు. అనంతరం దిశా మహిళా పోలీసులు కరపత్రలను ప్రజలకు అందజేశారు.

## ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌ను ఆదుకోండి

**కర్నూలు అర్బన్, జూన్ 02, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా మార్కెట్ యార్డులలోని ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్‌ను ఆదుకోవాలని తెలుగు నాగరాజు కోరారు. కర్నూలు మార్కెట్ యార్డులో నాగరాజు అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో సమాన పనికి సమాన వేతనం, అలాగే రెగ్యులర్ ఉద్యోగుల లాగా 60 సంవత్సరాలు ఉన్న సర్వీస్ ను 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. మార్కెట్ కమిటీలలో ఔట్సోర్సింగ్ ఎంప్లాయ్ మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. సీఎఫ్ఎంఎస్ కోడ్లో ఉండడంవల్ల మమ్మలను రెగ్యులర్ ఉద్యోగులుగా చూపించడం జరుగుతుందన్నారు. దీనివలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అమ్మఒడి లాంటి ఏ ప్రభుత్వ పథకాలు మాకు వర్తించడం లేదన్నారు. కావున ఈ చాలీచాలని జీతాలతో జీవనం సాగించడం ఇబ్బందికరంగా ఉండడం వలన మా సమస్యలను సీఎం దృష్టికి పోస్టు కార్డు ద్వారా తెలపడం జరిగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటరత్నం గారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్ గారు కర్నూల్ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

## విష సర్పం..అతని మెడకు దర్పం..

**- పాములను అదుపులోకి తీసుకోవడంలో దిట్ట..**

**- చాకచక్యంగా పాములు పట్టి అడవిలో వదులుతున్న సామాన్యుడు..**



**కోసిగి, జూన్ 2, ప్రభాతవార్త :** సర్పం పేరు వింటేనే ప్రతి ఒక్కరికి ఒళ్లు జలదరిస్తుంది.. ముఖ్యంగా పాము కనిపిస్తే ఆమడ దూరం పరిగెత్తుతాం.. అయితే ఇవన్నీ పక్కన పెట్టి సర్పం తనకు దర్పంగా మార్చుకుంటున్న సామాన్య వ్యక్తి.. పాములు పట్టడంలో తన చాతుర్యాన్ని ప్రదర్శించి వాటిని చాకచక్యంగా పట్టుకుని వాటితో కాసేపు సరదాగా ఆడుకుని అడవిలో వదిలివేయడం జరుగుతోంది.. ఇక ఇంట్లో పాము కనిపిస్తే చాలు ఇంటిల్లిపాది బయటకు పరుగుతులు తీస్తూ భయాందోళనకు గురవుతుంటారు.. ఈలాంటి పరిస్థితులలో ఈ పాములను పట్టేందుకు సవాళ్లను చేస్తూ కోసిగికి చెందిన పర్సగేరి వ్యవసాయ కూలీ నర్సారెడ్డి సర్పాలతో సయ్యాట ఆడుతుంటాడు..కోసిగి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీపనులు చేసుకుంటున్న పర్సగేని నర్సారెడ్డి అనే యువకుడు అక్షర జ్ఞానం తక్కువగా ఉన్నప్పటికి పాములను పట్టే విధానాన్ని నేర్చుకున్నాడు.. పొలాల్లో ఎక్కువ శాతం రైతులు పాము కాటుకు గురవుతుంటారని, పాము ఉందని తెలియని పరిస్థితుల్లో రైతులు పాముల పట్ల అజాగ్రత్తగా ఉండడంలో వాటి కాటుకు గురై మృత్యువాత పడుతున్నారని ఇది తనను కలచి వేసిందని నర్సారెడ్డి తెలిపారు.. దీంతో ఎలాగైన పాములు పట్టి సురక్షిత ప్రాంతంలో వదిలి వేయాలని నిర్ణయించుకున్నాడు.. దీంతో పాములను సునాయసనంగా పట్టి పాముల బారి నుండి పలువు రిని కాపాడుతున్నాడు.. అయితే పాములకు ఏలాం టి హానీ తలపెట్ట కుండా వాటిని అటవీ ప్రాంతంలో వదలివేస్తు న్నాడు.. ఇందులో భాగంగా శుక్రవారం కోసిగిలోని ఓ ఇంటిలో నాగుపాము ఉండడంతో కుటుంబీకులు భయాందోళనకు గురై ఈ యువకు డికి సమాచారం అందించారు.. వెంటనే అక్కడికి చేరుకుని ఇంటిలో దాగియున్న నాగుపామును పట్టుకుని బయటకు వచ్చి అందరు చూస్తుండగానే సర్పంతో సయ్యాట ఆడి దానిని మెడలో దర్పంగా వేసుకుని పలువురిని ఆశ్చర్యపరిచాడు.. ఎవరి ఇంట్లోనైనా పాములు ఉన్నట్లు తెలిస్తే వెంటనే తనకు సమాచారం అందించాలని తన ఫోన్‌నెం. 9000735042కు సమాచారం తెలిపితే వెంటనే అక్కడికి చేరుకుంటానని తెలిపారు.. కాగా తాను కోసిగి ప్రజలకు ఉచితంగా సేవలు చేసేందుకు ముందుకు వచ్చానని, తన సేవలను కోసిగి ప్రజలు వినియోగించుకోవాలని కోరారు..

## మంత్రి జయరాంను కలిసిన మాలమహానాడు నాయకులు



**ఆలూరు, జూన్ 2, ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంను మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది, నాయకులు హత్తిబెళగల్ ఈరన్న, మొలగవల్లి నాగరాజు, పెద్దహ్యాట వీరభద్ర, హెబ్బటం వన్నూరప్ప, హత్తిబెళగల్ లక్ష్మీనారాయణ, కురుకుంద గోపాల్, చిన్నహోతూరు భరత్‌లు శుక్రవారం మంత్రి జయరాంను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది మాట్లాడుతూ మే 31న ఆలూరులో నిర్వహించిన మాలల సింహగర్జన సభకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారం అందించి సభ నిర్వహణ కోసం రూ.50వేలు విరాళం ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే మాలలు మంత్రికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జయరాంను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలూరు ఎంపిపి రంగమ్మ తనయుడు వీరేష్, హొళగుంద మాలమహానాడు నాయకులు గాదిలింగ తదితరులున్నారు.

## రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో లేవు

**- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్**



**కర్నూలు రూరల్, జూన్ 2, ప్రభాతవార్త :** మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే రాష్ట్రంలో కూడా లేవని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. కర్నూలు మండలంలోని నందనపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని మిలిటరీ కాలనీ నందు శుక్రవారం 177వ రోజు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మిలిటరీ కాలనీ చేరుకున్న ఎమ్మెల్యే సుధాకర్‌కు గ్రామంలోని మహిళలు కుంకుమబొట్టు, హారతి ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. మండలంలోని వైసిపి నాయకులు భారీగా హాజరై ఎమ్మెల్యే సుధాకర్‌కు పూలమాల, శాలువాతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ద్వారా ఎంత నగదు వారి ఖాతాల్లోకి జమచేశారని తెలుసుకుని సంక్షేమ పథకాలు వివరించారు. అలాగే ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలు, అన్నదమ్ములు, వృద్ధులు ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకుండ ఉంటే తన దృష్టికి తీసుకొస్తే అర్హత ఉంటే వారికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. రాష్ట్ర అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యమన్నారు. 2024ఎన్నికల్లో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ, ఎంపిడిఓ భాస్కర్‌నాయుడు, గ్రామ సర్పంచ్ కొండూరు మాధురి, వైస్ ఎంపిపి నెహెమియా, కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు, నందనపల్లె వైసిపి నాయకులు మజీద్, గార్గేయపురం వైసిపి నాయకులు ఆర్ఎస్ఎఫ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లలను బడిబాట పట్టించండి

**భవిష్యత్తు స్థానానికి తల్లిదండ్రులు ప్రోత్సహించాలి**



**నంద్యాల క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:** ఇలాంటి ప్రోగ్రామ్ ఎంతో ప్రయోజకరమని పేద కుటుంబాల్లో ఉన్న పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు పేర్కొన్నారు. శుక్రవారం వరల్డ్ విజన్ ఇండియా నంద్యాల ప్రాంతీయ అభివృద్ధి కార్యక్రమం తరుపున మధుమణి నర్సింహోం కాన్ఫరెన్స్‌హాల్‌లో 8 గ్రామాల్లో నివసిస్తున్న 360 మంది బాలికలకు ఎడ్యుకేషన్ కిట్‌ప్రోగ్రామ్‌లో భాగంగా స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్, లంచబాక్స్, పెన్సిల్‌బాక్స్‌లు ముఖ్య అతిథిగా పాల్గొని ఏఎస్పీ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈయనతో పాటు ఐసిడిఎస్ పిడి నిర్మల, ఎంపిడిఓ భాస్కర్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ముందు రోజుల్లో మంచి విద్యార్థులుగా ఎదగాలని అకాంక్షించారు. పిల్లల భవిష్యత్తు ఉన్నతమైన స్థానానికి వచ్చే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతిరోజు పిల్లలను క్రమం తప్పకుండా బడిబాట పట్టించాలని కోరారు. వరల్డ్ విజన్ సంస్థ రూరల్ గ్రామాల్లో ఎంతో చక్కని పని స్వచ్ఛందసేవా సంస్థలతో కలిసి పలు కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఎంపిడిఓ మాట్లాడుతూ పిల్లల విద్య ఆరోగ్యభద్రత జీవనోపాధులకు సంబంధించి ఎన్నో పేదకుటుంబాల్లో ఉన్న పిల్లలకు చేయూత నిచ్చామన్నారు. ఐసిడిఎస్ పిడి నిర్మల మాట్లాడుతూ తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలను 18 సంవత్సరాలు నిండే వరకు విద్యకు ప్రోత్సహించాలని సూచించారు. 18 సంవత్సరాలు లోపు ఏవరికి కూడ వివాహం జరిపించకూడదు అలా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో మరణించిన కుటుంబాల్లో ఉన్న పిల్లలకు ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వరల్డ్ విజన్ సిబ్బంది తిరుపతిరావు, జేస్సీ అరుణ్‌కుమార్, రవికుమార్ జోసి, మదర్ సొసైటి ఫౌండర్ రామారావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు బటన్‌హోల్ ఆపరేషన్ సౌకర్యం : ఎమ్మెల్యే శ్రీదేవి



**పత్తికొండ, జూన్ 2, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిలిచిపోయిన బటన్‌హోల్ ఆపరేషన్లను తిరిగి ప్రారంభించినట్లు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ తెలిపారు. శుక్రవారం బటన్‌హోల్ ఆపరేషన్లను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి మరో గైనికాలజిస్ట్ వచ్చినప్పటికీ బటన్‌హోల్ ఆపరేషన్లు చేయలేదని దీంతో పత్తికొండలో మహిళలు బటన్‌హోల్ ఆపరేషన్ సౌకర్యం లేక సుదూర ప్రాంతాలైన కర్నూలు, ఆదోనికి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని మహిళల ఇబ్బందులను గమనించి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఆలూరు నుండి డాక్టర్ కల్పనను తిరిగి పత్తికొండకు రెగ్యులర్ వైద్యురాలిగా బదిలీ చేయించామన్నారు. కొన్ని పరికరాలు ఆసుపత్రికి అందుబాటులోకి వస్తే ఇక్కడే ఉచితంగా డెలివరీలు కూడా చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చెప్పారు.